


SHIVA SURYA TELUGU DAILY
# శివసూర్య
తెలుగు దిన పత్రిక
RNI APTEL : 2023/88704




కర్నూలు సంపుటి : 03, సంచిక : 328 ఛీఫ్ ఎడిటర్.. పేజీలు : 08, వెల రూ. 2రూ/ శుక్రవారం - 31 - జులై - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## జైలైనా సరే స్వదేశానికే‘.. బంగ్లాదేశ్‌కు తిరిగొస్తానన్న మాజీ ప్రధాని షేక్ హసీనా



- అరెస్టు కావడం, జైలు లేదా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్నప్పటికీ..
- ఎట్టి పరిస్థితుల్లోనూ డిసెంబర్ నాటికి స్వదేశానికి వెళ్లాలని నిశ్చయించుకున్నానని బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా పునరుద్ఘాటించారు.

ఢిల్లి : రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమంతో పదవికి రాజీనామా చేసిన 2024 ఆగస్టులో బంగ్లాదేశ్ నుంచి భారత్‌కు పారిపోయి వచ్చిన హసీనా.. ప్రస్తుతం న్యూఢిల్లీలో

## ఎన్నిసార్లు చెప్పాలి‘- జమ్మూకశ్మీర్ , లద్ధాఖ్ భారత్ లో అంతర్భాగమే

- జమ్ముకశ్మీర్ , లద్ధాఖ్ పై తప్పుడు సమాచారం వ్యాప్తి
- ఆ ప్రాంతాలు భారత్ లో అంతర్భాగమేనని స్పష్టం చేసిన విదేశాంగ మంత్రిత్వశాఖ



ఢిల్లి : జమ్మూకశ్మీర్ పై పదే పదే తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నవారికి భారత విదేశాంగ మంత్రిత్వశాఖ (ఎంఈఓ) బుధవారం స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. ఓ ప్రముఖ అమెరికన్ టీవీ షోలోని ఒక క్యారెక్టర్ వైరల్ మీమ్ ను షేర్ చేస్తూ, “నేను మీకు ఇది ఎన్ని సార్లు వివరించాలి?“ అనే క్యాప్షన్ ను జతచేసింది. ఈ విధంగా మొత్తం జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ ప్రాంతాలు భారతదేశంలో అంతర్భాగాలే అని మరోసారి స్పష్టం చేసింది. భారత విదేశాంగ శాఖ తన ఇన్ స్టా పోస్టులో “జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ కేంద్రపాలిత ప్రాంతాలపై పదేపదే అబద్ధాలు చెబుతూ, తప్పుడు ప్రచారాలు చేస్తే, మా స్పందన ఇలానే ఉంటుంది“ అని తేల్చిచెప్పింది. “ప్రస్తుతం పాకిస్థాన్ అక్రమణలో ఉన్న ప్రాంతాలతో సహా భారత్ లో ఉన్న జమ్మూకశ్మీర్ , మిగతా..2లో

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్
# విపక్షాల నినాదాల మధ్య ఆమోదం

- మూజువాణి ఓటుతో యాంటీ పేపర్ లీక్ బిల్లుకు ఆమోదం
- బిల్లును జేపీసీకి పంపాలని డిమాండ్ చేసిన కొందరు ఎంపీలు
- ఎంపీలు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు ప్రకటించిన స్పీకర్ ఓం బిర్లా




ఢిల్లి : యాంటీ పేపర్ లీక్ చట్ట సవరణ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ‘వుయ్ వాంట్ జస్టిస్‘ అనే విపక్షాల నినాదాల మధ్య మూజువాణి ఓటుతో బిల్లుకు ఆమోదం తెలిపింది. బిల్లును జేపీసీకి పంపాలని కొందరు ఎంపీలు డిమాండ్ చేసినా, వారు ప్రతిపాదించిన సవరణలు వీగిపోయినట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు. అనంతరం స్పీకర్ ఓం బిర్లా లోక్‌సభను గురువారానికి వాయిదా వేశారు. పేపర్ లీక్‌లకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం స్పష్టం చేసింది.

## రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది



- సింగరేణికే బొగ్గు బ్లాకులు కేటాయించాలనే విన్నపాలను పట్టించుకోవడం లేదన్న కవిత
- టీఎస్ జెన్‌కోను రంగంలోకి దింపడం వెనుక మర్మం ఏమిటని ప్రశ్న
- ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు డ్రామా ఆడుతున్నారని విమర్శ

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిల తీరు వల్ల తెలంగాణకే గర్వకారణమైన సింగరేణి సంస్థ తన అస్తిత్వాన్ని, ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడిందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బహిరంగ వేలం ద్వారా కాకుండా నేరుగా సింగరేణి సంస్థకే

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు
# సుప్రీంకోర్టులో భారీ ఊరట

- తెలంగాణలోని కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఊరట కల్పించింది.
- కేంద్ర పర్యావరణ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండాన్ని రద్దు చేసినప్పటికీ..
- ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులు చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది.



హైదరాబాద్, జులై 29: తెలంగాణలోని పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, గౌరవెల్లి రిజర్వాయర్ వంటి కీలక సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టు భారీ ఉపశమనం కల్పించింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ 2021లో జారీ చేసిన ఆఫీస్ మెమోరాండం(ఓఎం)ను సుప్రీంకోర్టు కొట్టివేసినా.. ఆ ఉత్తర్వు ఆధారంగా ఇప్పటికే మంజూరైన పర్యావరణ అనుమతులన్నీ పూర్తిగా చెల్లుబాటులోనే ఉంటాయని స్పష్టం చేసింది. ఈ తీర్పు భవిష్యత్తుకు మాత్రమే వర్తిస్తుందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య కాంత్

## సర్‘ ప్రక్రియను వేగవంతం చేయాలి



సర్ ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్‌ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు.

ఢిల్లీ, జులై 29 : ప్రత్యేక సమగ్ర సవరణ(సర్) ప్రక్రియను కాంగ్రెస్ బీఎల్‌ఏలు వేగవంతం చేయాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజలకు చేరువ చేసేందుకు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్‌పై జిల్లా ఇన్‌చార్జ్, జిల్లా పీసీసీలతో చర్చించి ముగ్గురు సభ్యులతో ప్యానల్ ఏర్పాటు చేసి నివేదిక అందించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరికి ఓటు హక్కు ఉండాలని సూచించారు.

## భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి




ఆగస్టు 1న ప్రధాని చేతుల మీదుగా భోగాపురం విమానాశ్రయం ప్రారంభం

విమానాశ్రయ ప్రారంభోత్సవానికి తరలిరావాలని ప్రజలకు మంత్రుల విజ్ఞప్తి

లక్షలాది మంది రాక నేపథ్యంలో స్థానిక నేతలకు మంత్రుల దిశానిర్దేశం

అమరావతి : భోగాపురంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన ‘అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం‘ ప్రారంభోత్సవానికి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఆగస్టు 1వ తేదీన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా ఈ విమానాశ్రయం అట్టహాసంగా ప్రారంభం కానుంది. ఈ చారిత్రక ఘట్టాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పి. నారాయణ, ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఉత్తరాంధ్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. భారీ జనసమీకరణపై దిశానిర్దేశం : ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో అధికార యంత్రాంగం, నేతలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మిగతా..2లో

## తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా



తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా

భారీ వర్షాలు కురుస్తున్నాయి.

దీంతో వాగులు, నదులు, చెరువులు

ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి.

పలు చోట్ల వరద ఉధృతికి రహదారులు కొట్టుకుపోయాయి.

తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా

హైదరాబాద్: తీవ్ర వాయుగుండం ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు, నదులు, చెరువులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. పంటలు నీటమునిగాయి. మిగతా..2లో

## తప్పుడు స్టేట్ మెంట్లతో పొగాకు రైతులకు నష్టం చేయొద్దు - జగన్ కు మంత్రి అచ్చెన్నాయుడు హితవు



- పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగిటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దన్న మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి : ‘రైతుల శ్రేయస్సు కోరుకోవడమే రాజకీయ నాయకుడి లక్షణం‘, వారికి ఉపయోగపడే నిర్మాణాత్మక సలహాలు ఇస్తే ఆహ్వానిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. వైఎస్సార్సీపీ అధినేత జగన్

## సమాజానికి ఏం సందేశం ఇస్తారు?
# నేరప్రవృత్తి ఇకనైనా మార్చుకోరా

- సీదిరి పరామర్శకు జగన్ వెళ్లడంపై సీఎం ఆగ్రహం
- వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ నేత ఉన్నారని సీఎం మండిపాటు



అమరావతి : వ్యవస్థలు నిర్మాణం చేసేవాళ్లు, చట్టాలను గౌరవిస్తూ న్యాయనికి లోబడి నడుచుకుంటారని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. గొడ్డలి పార్టీ నేతలకు చట్టాలంటే గౌరవం లేదని సీఎం చంద్రబాబు ధ్వజమెత్తారు. వ్యవస్థలు నిర్మాణం చేద్దామనే సంకల్పంతో ఎవరైనా రాజకీయాల్లోకి వస్తారని, కానీ గొడ్డలి పార్టీ నేతలు అందుకు భిన్నమని సీఎం అభిప్రాయపడ్డారు. సచివాలయంలో అందుబాటులో ఉన్న నేతలతో సీఎం సమావేశమయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ వైఎస్సార్సీ అధినేత తీరుపై అసహనం వ్యక్తం చేశారు. సీఎం ఆగ్రహం: సీదిరి అప్పలరాజును పరామర్శించేందుకు రేపు జగన్ జైలు బాట పడుతున్న విషయాన్ని నేతలు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వ్యవస్థల్ని నాశనం చేయటమే లక్ష్యంగా గొడ్డలి పార్టీ నేత ఉన్నారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. గొర్రెల కాపరి చనిపోతే సాక్ష్యాలు తారుమారు చేసి ఇంకొకరి జీవితాన్ని బలిచేద్దాం అనుకున్న వారిని పరామర్శించి సమాజానికి ఏం సందేశం ఇస్తారని చంద్రబాబు నిలదీశారు. వైఎస్సార్సీపీది హింసాప్రవృత్తి: మిగతా..2లో

## నల్లమలలో శాశ్వతంగా పులి గర్జన ఉండేలా చేయడమే లక్ష్యం: డిప్యూటీ సీఎం పవన్



- ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా వన్యప్రాణి ప్రేమికులకు పవన్ శుభాకాంక్షలు
- జాతీయ జంతువు పులిని కాపాడుకుందామని పిలుపునిచ్చిన పవన్
- ఏపీలో 68 పులులు, 11 పులి పిల్లలు ఉన్నట్లు తేలిందన్న పవన్

అమరావతి : రాష్ట్రంలో పులుల సంరక్షణతో పాటు వాటి సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా మిగతా..2లో

## సమాజానికి ఏం సందేశం ఇస్తారు?

# నేరప్రవృత్తి ఇకనైనా మార్చుకోరా

కారు చక్రాల కింద వ్యక్తి నలిగిపోతే కనీసం ఆసుపత్రికి తీసుకెళ్దామనే మానవత్వం కూడా గొడ్డలి పార్టీ అధినేతకు లేదన్నారు. పుట్టిన రోజులకు గొడ్డళ్లతో జంతు బలులు చేసి రాక్షసానందం పొందే హింస ప్రవృత్తి ఆ పార్టీదన్నారు. నేరాల నియంత్రణకు 2014-19 మధ్య 15 వేల సీసీ కెమెరాలు రాష్ట్రమంతటా ఏర్పాటు చేస్తే వైఎస్సార్సీపీ హయాంలో వాటిని నిర్వీర్యం చేశారన్నాకు. కూటమి అధికారంలోకి రాగానే వాటిని పునరుద్ధరించామన్నారు. నేరస్థుల్ని సాక్ష్యాలతో సహా పట్టుకోగలుగుతున్నామన్నారు. రోడ్డు ప్రమాదంలో ఫాస్టర్ ప్రవీణ్ చనిపోతే హత్యగా చిత్రీకరించి రాజకీయ బురద చల్లారన్నారు. నేరస్తులకే ఆయన అండ: సీసీటీవీ ఆధారాలు అన్నీ బయటపెట్టే సరికి తోకముడిచారని వ్యాఖ్యానించారు. నేరప్రవృత్తి కలిగిన వారు తాము నేరం చేసి ఎదుటివారిపై రుద్దాలని చూస్తారన్న చంద్రబాబు, ఆలాంటి వారంతా గొడ్డలి పార్టీలోనే ఉన్నారని ఆరోపించారు. గంజాయి బ్యాచ్‌లను వెంటేసుకుని నేరస్థుల్ని పరామర్శించటమే పనిగా గొడ్డలి పార్టీ ఉందని దుయ్యబట్టారు.

## తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

ఈ కీలక సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలకు ఎలాంటి చట్టపరమైన ఆటంకం ఉండదని స్పష్టత వచ్చింది. అదే సమయంలో భవిష్యత్తులో చేపట్టే కొత్త ప్రాజెక్టులకు ముందస్తు పర్యావరణ అనుమతులు తప్పనిసరిగా ఉండాలని న్యాయస్థానం పేర్కొంది. కార్యనిర్వాహక ఉత్తర్వుల ద్వారా చట్టాలను భర్తీ చేయడం సాధ్యంకాదని వ్యాఖ్యానించిన ధర్మాసనం.. అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపులు ఇవ్వాలంటే కేంద్రప్రభుత్వం చట్టబద్ధమైన నోటిఫికేషన్ జారీ చేయాల్సిందేనని సూచించింది. ఇప్పటికే పూర్తైన లేదా నిర్మాణంలో ఉన్న కీలక ప్రాజెక్ట్ పనులకు ఎలాంటి అంతరాయం ఉండదని న్యాయస్థానం పేర్కొనడంతో తెలంగాణ ప్రభుత్వం, సాగునీటి ప్రాజెక్టులకు ఇది కీలక ఊరటనిచ్చిన తీర్పుగా భావిస్తున్నారు.

## సర్' ప్రక్రియను వేగవంతం చేయాలి: భట్టి విక్రమార్క

ఏఐసీసీ కార్యాలయంలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు జరిగిందని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. 'సర్'పై రివ్యూ చేశామని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. 36 వేల మంది బీఎల్ఏ(దీూూా)లను నియమించినట్లు చెప్పారు. 50 నుంచి 60 శాతం ఈ ప్రక్రియ పూర్తయిందని వెల్లడించారు. రెండు, మూడు రోజుల్లో వందశాతం పూర్తవుతుందని వివరించారు. అర్హతగల ఓటర్ల ఓటు హక్కు కాపాడటం తమ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈసారి 'సర్' ప్రక్రియ దురుద్దేశంతో జరుగుతుందని చెప్పారు. ఓట్లను కాపాడే ఉద్దేశంతో ఈ సమావేశంలో చర్చించామని తెలిపారు. సంస్థాగత బలోపేతం, పార్టీ ప్రభుత్వ సమన్వయంపై మాట్లాడామని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

### ఢిల్లీలో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం..

కాగా, ఢిల్లీ ఇందిరా భవన్‌లో తెలంగాణ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం ఈరోజు (బుధవారం) జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ , మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , సీతక్క , సీడబ్ల్యూసీ సభ్యులు మంత్రి దామోదర్ రాజానర్సింహ, వంశీ చంద్ పాల్గొన్నారు. ఏఐసీసీ తెలంగాణ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. తెలంగాణలో 'సర్' ప్రక్రియ, పార్టీ - ప్రభుత్వం మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయడంపై ప్రధానంగా చర్చించారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఏర్పాటు చేసిన కోఆర్డినేషన్ కమిటీ పనితీరు, ఇప్పటివరకు తీసుకున్న నిర్ణయాల అమలుపై సమీక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పార్టీ కార్యక్రమాల సమన్వయం, ప్రజలకు చేరువ చేసే కార్యాచరణపై మాట్లాడారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు, సంస్థాగత బలోపేతం, రాజకీయ పరిస్థితులపై కూడా ఈ సమావేశంలో చర్చించినట్లు సమాచారం.

## తెలంగాణలో భారీ వర్షాలు.. తడిసిముద్దైన భూపాలపల్లి జిల్లా

పలు చోట్ల వరద ఉద్ధృతికి రహదారులు కొట్టుకుపోయాయి. దీంతో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జలాశయాలు నిండి పోయి జలకళను సంతరించుకున్నాయి. భారీ వర్షాల నేపథ్యంలో పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఎడతెగకుండా కురుస్తున్న వర్షాలతో భూపాలపల్లి జిల్లా తడిసిముద్దవుతోంది.

# జైలైనా సరే స్వదేశానికే'.. బంగ్లాదేశ్‌కు తిరిగొస్తానన్న మాజీ ప్రధాని షేక్ హసీనా

ఓ రహస్య ప్రాంతంలో ఉన్న సంగతి తెలిసిందే. స్వదేశానికి తిరిగి రావడం వల్ల కలిగే పరిణామాలను ఎదుర్కోవడానికి తాను సిద్ధంగా ఉన్నానని ఆమె చెప్పారు. 'నన్ను చంపొచ్చు.. అరెస్ట్ చేయొచ్చు.. జైల్లో పెట్టొచ్చు' అని ఏఎఫ్‌పీ అడిగిన ప్రశ్నలకు మెయిల్ ద్వారా ఆమె సమాధానం ఇచ్చారు. 'అక్కడకు వెళ్తే నా పరిస్థితి ఎలా ఉంటుందో నాకు పూర్తిగా తెలుసు. అయినా, నా ప్రజలు నన్ను పిలుస్తున్నారు కాబట్టి నేను తిరిగి వెళ్లాలనుకుంటున్నాను.. " అని ఆమె అన్నారు. తాను, తన రాజకీయ మిత్రులు ప్రవాసం నుంచి తిరిగి వచ్చి బంగ్లాదేశ్‌లోని కోర్టులను ఎదుర్కొంటామని హసీనా ఇటీవల రాయిటర్స్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించారు. తన పార్టీ నాయకులు, కార్యకర్తలు తీవ్రమైన అణచివేతకు గురవుతున్నారని ఆమె పేర్కొన్నారు. "ఒకవేళ మరణమే వస్తే.. అది నా దేశం మట్టిలోనే రావాలని కోరుకుంటున్నానని, ఎక్కడైతే తన తల్లిదండ్రులు సమాధులు ఉన్నాయో? ఎక్కడైతే వారి రక్తం చిందిందో అక్కడే కన్నుమూయాలనేది నా కోరిక' అని హసీనా స్పష్టం చేశారు. జులై 2024లో రిజర్వేషన్లకు వ్యతిరేకంగా విద్యార్థుల నేతృత్వంలో జరిగిన నిరసనలపై షేక్ హసీనా ప్రభుత్వం వ్యవహరించిన తీరు, 15 ఏళ్ల ఆమె పాలన ముగియడానికి దారితీసిన ఘటనలపై బంగ్లాదేశ్‌కు చెందిన 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్' ఆమెకు మరణశిక్ష విధించింది. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలకు రిజర్వేషన్లను కల్పించడాన్ని యువత తీవ్రంగా వ్యతిరేకిస్తూ వీధి పోరాటాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో ఆందోళనకారులపై భద్రతా దళాలు ఉక్కుపాదం మోపడంతో చివరకు దేశవ్యాప్త ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమంగా రూపాంతరం చెందింది. నెలల పాటు కొనసాగిన నిరసనల్లో వందల మందిని నిర్బంధించగా.. ఈ ఘటనల్లో వేలాది మంది గాయపడ్డారు. చివరకు ఆందోళనలు తీవ్రమై దేశం మొత్తం వ్యాప్తిచెందడంతో ఆగస్టు 2024లో ఆమె రాజీనామా చేసి, ప్రాణాలు కాపాడుకోడానికి బంగ్లాదేశ్‌ను వీడారు. అనంతరం మొహమూద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడిన మధ్యంతర ప్రభుత్వం హసీనా, ఆమె క్యాబినెట్‌లో మంత్రులకు వ్యతిరేకంగా పలు క్రిమినల్ కేసులు నమోదుచేసింది. తర్వాత ఆమె పార్టీ అవామీ లీగ్‌పై నిషేధం విధించి, అదే సమయంలో పలువురు సీనియర్ పార్టీ నాయకులను అరెస్ట్ చేశారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) విజయం సాధించి, తారిక్ రెహమాన్ నూతన ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేశారు. షేక్ హసీనా, ఆయన తల్లి ఖలేదా జియా మధ్య ఆధిపత్యంలో దశాబ్దాల పాటు సాగిన రాజకీయాల తర్వాత.. ఎన్నికైన మొదటి పురుష ప్రధానమంత్రిగా నిలిచారు. వారి ఇరువురి మధ్య దశాబ్దాల పాటు సాగిన వైరాన్ని 'బ్యాటిల్ ఆఫ్ బేగమ్స్'గా వర్ణిస్తుంటారు.

# బొగ్గు బ్లాక్ అలొకేషన్ కేసు- మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌పై ఉన్న కేసును కొట్టివేసిన సుప్రీంకోర్టు

ఈ మేరకు సీజేఐ నేతృత్వంలోని బెంచ్ నిర్ణయం- ఈ కేసులో మన్మోహన్ సింగ్‌కు సీబీఐ క్లీన్‌చిట్- కేసు కొనసాగించిన ట్రైల్ కోర్టు తీరును తప్పు పట్టిన బెంచ్

ఢిల్లీ : మాజీ ప్రధాని దివంగత డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. 2005లో ఒడిశాలోని తలబీరా-2 బొగ్గు బ్లాక్ కేటాయింపునకు సంబంధించిన కుంభకోణం కేసులో ఆయనకు క్లీన్ చీట్ ఇచ్చింది. ఈ కేసులో సీబీఐ దాఖలు చేసిన క్లోజర్ రిపోర్టును పరిశీలించి, ప్రత్యేక కోర్టు జారీ చేసిన సమన్లను బుధవారం రద్దు చేసింది. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ వి. మోహనలతో కూడిన ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది. కేసును పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు న్యాయమూర్తికి ఎటువంటి కారణం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. మన్మోహన్ సింగ్ మరణించిన నేపథ్యంలో ఈ అప్పీల్‌ను కొట్టివేసే అవకాశం ఉన్నప్పటికీ, ప్రత్యేక కోర్టు సమన్లు జారీ చేసిన అంశాన్ని పరిశీలించాల్సిన అవసరం ఉందని న్యాయస్థానం పేర్కొంది. అయితే, సీబీఐ సమర్పించిన క్లోజర్ రిపోర్టులను తిరస్కరించి, నిందితులకు సమన్లు జారీ చేయాల్సిన అవసరం స్పెషల్ కోర్టు జడ్జికి ఎంతమాత్రం లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు నిర్దేశించిన న్యాయ ప్రమాణాల ప్రకారం ఈ వ్యవహారాన్ని పరిశీలించామని వివరించింది. 2005లో ఒడిశాలోని తలబీరా-2 బొగ్గు గనికి సంబంధించిన కేసు ఇది. అయితే, ఆ సమయంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ బొగ్గు, గనుల శాఖల బాధ్యతలను కూడా చూశారు. అప్పట్లో ఈ కేటాయింపులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో సీబీఐ విచారణ ప్రారంభించింది. ఈ కేసులో మన్మోహన్ సింగ్‌తో పాటు ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ మంగళం బిర్లా, మాజీ బొగ్గు శాఖ కార్యదర్శి పి.సి. పరాఖ్‌తో పాటు మరో ముగ్గురిని ప్రత్యేక సీబీఐ కోర్టు నిందితులుగా పరిగణిస్తూ సమన్లు జారీ చేసింది. దాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, విచారణ ప్రారంభ దశలోనే సుప్రీంకోర్టు ప్రత్యేక కోర్టు ఉత్తర్వులపై స్టే విధించింది. మరోవైపు, ప్రజాప్రతినిధిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలంటే చట్టం ప్రకారం ముందస్తు అనుమతి తప్పనిసరి అని అప్పట్లో మన్మోహన్ సింగ్ వ్యాఖ్యానించారు. తలబీరా-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు విషయంలో తాను ఎలాంటి నేరపూరిత ఉద్దేశంతో వ్యవహరించలేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ కేసులో సీబీఐ తన ఎఫ్ఐఆర్‌లో పరాఖ్, బిర్లా, మెస్సర్స్ హిండాల్కో ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఇతర వ్యక్తుల పేర్లను చేర్చింది. ఆ తర్వాత ఏజెన్సీ కోర్టులో నివేదికను దాఖలు చేయగా కోర్టు దానిని స్వీకరించడానికి నిరాకరించింది. మన్మోహన్ సింగ్‌ను, అప్పటి ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)లోని కొందరు ఉన్నతాధికారులను, అప్పటి ప్రిన్సిపల్ సెక్రటరీ టి.కె.ఎ. నాయర్, ప్రైవేట్ సెక్రటరీ బి.వి.ఆర్. సుబ్రమణ్యంతో సహా విచారించాలని కోర్టు సీబీఐని ఆదేశించింది. కాగా, సుప్రీంకోర్టు తాజా తీర్పుతో ప్రముఖ పారిశ్రామికవేత్త కుమార్ మంగళం బిర్లా, మాజీ బొగ్గు శాఖ కార్యదర్శి పి.సి. పరాఖ్, అలాగే ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో ముగ్గురికి కూడా ఉపశమనం లభించింది. గతకొంతకాలంగా వీరిపై కొనసాగుతున్న క్రిమినల్ చర్యలకు ముగింపు పలికినట్లయింది. ఇదిలా ఉండగా, భారత 13వ ప్రధాని అయిన మన్మోహన్ సింగ్

## తప్పుడు స్టేట్ మెంట్లతో పొగాకు రైతులకు నష్టం చేయొద్దు - జగన్ కు మంత్రి అచ్చెన్నాయుడు హితవు

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో పొగాకు ధరల పతనంపై ఇటీవల తీవ్ర విమర్శలు చేశారు. పొగాకు రైతులను ప్రభుత్వం ఆదుకుంటున్న సమయంలో నెగెటివ్ స్టేట్‌మెంట్లతో మరింత నష్టం చేయొద్దని ఆయన హితవు పలికారు. 'నీ స్టేట్‌మెంట్ల వల్ల రైతులు మరింత ఒత్తిడిలోకి గురయ్యే అవకాశం ఉందని, కనీసం అదైనా ఆలోచించు జగన్మోహన్ రెడ్డి' అంటూ మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. పొగాకు రైతులను గతంలోనూ, ఇప్పుడూ సక్రమంగా ఆదుకుంటున్న ప్రభుత్వం తమదేనని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు అండగా ఉంటున్నాం: 2014-15లో ఎఫ్‌సీవీ పొగాకు ధరలు పడిపోయినప్పుడు కేజీకి 20 రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకున్నామన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 11 మిలియన్ కేజీల పొగాకు మాత్రమే కొనుగోలు చేసి అప్పటి ప్రభుత్వం చేతులు దులుపుకుందని ఆరోపించారు. గత ఏడాది 25 మిలియన్ కేజీల హెచ్‌డీ బర్లీ పొగాకును రూ. 270 కోట్లతో కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నామన్నారు. కేంద్రంతో సంప్రదింపులు పొగాకు కంపెనీలపై ఒత్తిడి తెచ్చి రైతుల నుంచి కొనుగోళ్లు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. రైతులకు కేజీకి 20 సాయం అందించేందుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 94 మిలియన్ కేజీల పొగాకు కొనుగోలుకు చర్యలు చేపట్టామన్నారు. అలాంటి స్టేట్ మెంట్లు వద్దు: పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు రూ. 188 కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధం చేశామని మంత్రి వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిరోజూ పొగాకు రైతుల సమస్యలపై సమీక్షిస్తూ తగిన ఆదేశాలు ఇస్తున్నారన్నారు. పొగాకు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం చేస్తున్న చర్యలు జగన్మోహన్ రెడ్డికి కనిపించడం లేదా అని నిలదీశారు. 'జగన్మోహన్ రెడ్డి రైతులకు మంచి చేసే పని చేయి, వారిని మభ్యపెట్టడానికే చేసే నీ స్టేట్‌మెంట్లు మానుకోవాలి' అని మంత్రి అచ్చెన్నాయుడు హితవు పలికారు.

## నల్లమలలో శాశ్వతంగా పులి గర్జన ఉండేలా చేయడమే లక్ష్యం: డిప్యూటీ సీఎం పవన్

మొదటి పేజి తరువాయి

వన్యప్రాణి ప్రేమికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. 2010లో పులుల సంరక్షణ కోసం చేసిన సంకల్పాన్ని అమలు చేస్తూ, జాతీయ జంతువు పులిని కాపాడుకుందామన్నారు. పులులను సంరక్షించడం అంటే మన అడవులను, జల వనరులను, వన్యప్రాణులను, భావితరాలకు అందించాల్సిన సహజ వారసత్వాన్ని కాపాడటమని తెలిపారు. నల్లమల అడవులో పులి గర్జన: జీవ వైవిధ్య పరిరక్షణలో పులుల పాత్ర అమోఘమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. పులుల సంరక్షణలో దేశానికే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలిపామని పేర్కొన్నారు. ఈ మేరకు పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. తూర్పు కనుమల్లో పులుల పునరుజ్జీవం వైపు అడుగులు వేస్తున్నామన్నారు. నల్లమల అడవుల్లో పులి గర్జన శాశ్వతంగా ఉండేలా చేయడమే లక్ష్యమని పవన్ తెలిపారు. మన దేశంలోనే 75 శాతం పులులు: "ప్రాజెక్ట్ టైగర్" వంటి కార్యక్రమాల ద్వారా నేడు ప్రపంచంలోని పులులలో దాదాపు 75 శాతం మన దేశంలో నివసిస్తున్నాయన్నారు. ఇది భారతదేశం సాధించిన అపూర్వ పర్యావరణ విజయానికి నిదర్శనంగా అభివర్ణించారు. దేశంలోనే అతి పెద్ద పులుల సంరక్షణ ప్రాంతమైన నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్ మన రాష్ట్రంలో ఉండటం గర్వకారణమన్నారు. తాజా అంచనాల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో 68 పులులు, 11 పులి పిల్లలు ఉన్నట్లు తేలటం సంతోషంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పులుల సంరక్షణ కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. అలాగే వేట నిరోధక వ్యవస్థను బలోపేతం చేశామని వివరించారు. డ్రోన్లు, కెమెరా ట్రాప్‌లు, ఆధునిక పర్యవేక్షణ వ్యవస్థల ద్వారా అటవీ ప్రాంతాల నిఘాను మరింత సమర్థంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు: తూర్పు కనుమల్లో పులుల జనాభాను పెంచేందుకు మహారాష్ట్రలోని చంద్రపూర్ అటవీ పరిధి నుంచి 2 ఆడ పులులను, మధ్యప్రదేశ్ నుంచి మరో రెండు ఆడ పులులను తీసుకురావడానికి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. దీనికి కేంద్ర పర్యావరణ, అటవీ శాఖతో పాటు సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలతో



చర్చించామన్నారు. పులుల సంరక్షమ చరిత్రలో ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా పవన్ అభివర్ణించారు. నాగార్జునసాగర్‌శ్రీశైలం టైగర్ రిజర్వ్‌లో వేట నిరోధక శిబిరాల సంఖ్యను 89 నుంచి 150కు పెంచామన్నారు. దీనివల్ల సుమారు 800 మంది గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని పవన్ తెలిపారు. పర్యావరణ సమతుల్యతను పరిరక్షించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిస్థాయి నిబద్ధతతో పనిచేస్తోందన్నారు.

# భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవాన్ని జయప్రదం చేయాలి

మొదటి పేజి తరువాయి

ప్రారంభోత్సవ సభకు ఉమ్మడి జిల్లాల నుంచి లక్షలాది మంది ప్రజలు హాజరుకానున్నారని మంత్రులు తెలిపారు. ఇంతపెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా మంత్రులు నారాయణ, రవికుమార్ వివిధ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. జనసమీకరణ, భద్రత, రవాణా ఏర్పాట్లపై స్థానిక నేతలకు పలు కీలక సూచనలు చేశారు. భోగాపురం విమానాశ్రయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజును ప్రత్యేకంగా ఆహ్వానించినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. భోగాపురంలో విమానాశ్రయం ఏర్పాటు కావడంలో ఆయన పాత్ర ఎంతో ఉందన్నారు. గతంలో అశోక్ గజపతిరాజు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న సమయంలోనే దీనికి అడుగులు పడ్డాయని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం : గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో భోగాపురం విమానాశ్రయ పనులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రులు విమర్శించారు. అప్పట్లో పనులన్నీ నత్తనడకన సాగాయన్నారు. అయితే, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిస్థితి పూర్తిగా మారిందన్నారు. కూటమి రాకతో విమానాశ్రయ నిర్మాణ పనులు శరవేగంగా పూర్తి



అయ్యాయని సంతోషం వ్యక్తం చేశారు. విజయనగరం నగర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఎన్నో చర్యలు తీసుకుంటోందని పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. మౌలిక సదుపాయాల కల్పనకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇప్పటి వరకు నగరంలో రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, తాగునీటి సౌకర్యాల కల్పన కోసం రూ. 36 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు ఆయన అధికారికంగా వెల్లడించారు. ఈ నిధులతో నగర రూపురేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యలకు చెక్ : విజయనగరం జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన విద్యుత్ సమస్యల పరిష్కారానికి తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. లో-వోల్టేజీ, విద్యుత్ కోతల సమస్యలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాగా, విజయనగరం అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తున్న మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్‌లకు స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతిరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. "ఆగస్టు 1న ప్రధాని మోదీ భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. ఈ సభకు లక్షలాదిగా తరలివచ్చి కార్యక్రమాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు జయప్రదం చేయాలి. విజయనగరం అభివృద్ధికి మా ప్రభుత్వం రూ. 36 కోట్ల నిధులు మంజూరు చేసింది. ఈ విమానాశ్రయానికి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడే అడుగులు వేసిన అశోక్ గజపతిరాజు గారిని ప్రారంభోత్సవానికి ఆహ్వానించాం. వైఎస్సార్సీపీ హయాంలో ఈ పనులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. కూటమి ప్రభుత్వం రాకతోనే పనులు శరవేగంగా పూర్తయ్యాయి." -పి. నారాయణ, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి "ప్రధాని సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకానున్నందున తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నియోజకవర్గాల్లో పర్యటించి స్థానిక నేతలకు దిశానిర్దేశం చేశాం. సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలి. అలాగే విజయనగరంలో దీర్ఘకాలంగా ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి మా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే మా లక్ష్యం."

# రేవంత్, కిషన్ రెడ్డి కారణంగా సింగరేణి అస్తిత్వం ప్రమాదంలో పడింది

మొదటి పేజి తరువాయి



మణుగూరు పీకేవోసీపీ బొగ్గు బ్లాక్ వేలం నిర్వహించడం వెనుక పెద్ద కుట్ర దాగి ఉందని ఆమె ఆరోపించారు. సింగరేణి నేరుగా వేలంలో పాల్గొంటుందని పైకి ప్రకటించిన ప్రభుత్వం, తెరవెనుక మాత్రం టీఎస్ జెన్‌కోను పోటీలోకి తెచ్చేలా కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తోందని కవిత మండిపడ్డారు. బొగ్గు తవ్వకాల్లో శతాబ్దాల అనుభవం, ప్రావీణ్యం ఉన్న సింగరేణి సంస్థకు పోటీగా.. ఎలాంటి అనుభవం లేని టీఎస్ జెన్‌కోను రేసులోకి దింపడం వెనుక ఉన్న మర్మమేమిటో రేవంత్ రెడ్డి స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. జెన్‌కో ద్వారా బొగ్గు బ్లాకులను దక్కించుకుని, ఆ తర్వాత అనుభవం లేదనే నెపంతో వాటిని ప్రైవేటు సంస్థలకు అప్పగించేందుకు ఈ ముసుగు డ్రామా ఆడుతున్నారని ఆమె ధ్వజమెత్తారు. సింగరేణి భవిష్యత్తు, అభివృద్ధిపై కిషన్ రెడ్డికి నిజంగానే చిత్తశుద్ధి ఉంటే, వేలం ప్రక్రియతో సంబంధం లేకుండా నేరుగా కేటాయింపులు జరపాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ వేలం పోటీ నుంచి టీఎస్ జెన్‌కోను రాష్ట్ర ప్రభుత్వం తప్పించాలని డిమాండ్ చేశారు.

ఎన్నిసార్లు చెప్పాలి'- జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ భారత్ లో అంతర్భాగమే

లద్దాఖ్ లు భారతదేశంలో విభాజ్య అంతర్భాగాలు. ప్రస్తుతం పీవోకేలో నిర్వహిస్తున్న ఎన్నికల ప్రక్రియ, పాకిస్థాన్ తన అక్రమ ఆక్రమణను కప్పిపుచ్చుకోవడానికి, ఆ ప్రాంతంలో జరుగుతున్న ఘోరమైన మానవ హక్కుల ఉల్లంఘనలను కప్పిపుచ్చేందుకు చేస్తున్న ప్రయత్నం తప్ప మరొకటి కాదు. ఇస్లామాబాద్ దశాబ్దాలుగా చేస్తున్న వ్యవస్థాగత ఆర్థిక దోపిడీ, ప్రాథమిక హక్కుల నిరాకరణ, పరిపాలనాపరమైన అణచివేతకు ప్రత్యక్ష పర్యవసానమే పీవోకేలో జరుగుతున్న భారీ నిరసనలు."

- భారత విదేశాంగ శాఖ

ఫ్యాక్ట్ చెక్ భారత విదేశాంగ శాఖ తన ఎక్స్ ఖాతాలో ఇదే సందేశాన్ని షేర్ చేస్తూ, ఒక నెటిజన్ చేసిన తప్పుడు వాదనలకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే? ఓ నెటిజన్ తన పోస్టులో జమ్మూకశ్మీర్ గురించి తప్పుడు వాదనలు చేశాడు. "జమ్మూకశ్మీర్ , లద్దాఖ్ భారత్ లో అంతర్భాగాలు కావు. ఐరాస తీర్మానాల ప్రకారం, ఆ మొత్తం ప్రాంతం వివాదాస్ప భూభాగం. ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ, భారత్ 2019లో ఆ ప్రాంతాన్ని అక్రమంగా విలీనం చేసుకుంది. అలాకాకుండా పాక్ అధీనంలోని జమ్మూకశ్మీర్ కు పాక్షిక స్వయంప్రతిపత్తిని కలిగి ఉంది. కశ్మీరీలకు స్వయం నిర్ణయాధికారాన్ని నిరాకరిస్తూ, ఏజేకే ఎన్నికలను నామమాత్రపు ఎలక్షన్స్ అనడం పూర్తిగా కపటత్వం. కేవలం నియంత్రణ రేఖ (ఎల్ వోసీ)కి భారత్ వైపు ఉన్న ప్రాంతంలోనే బలవంతపు ఆక్రమణ ఉంది" అని అన్నాడు. ఈ వాదనలను భారత విదేశాంగ శాఖ పూర్తిగా తిరస్కరించింది. పాకిస్థాన్ ఆక్రమణలో ఉన్న భూభాగాలన్నీ భారత్ తో విడదీయరాని భాగాలను స్పష్టం చేసింది. ప్రస్తుతం పీఓకేలో పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు కేవలం కంటితుడుపు చర్యలేనని పేర్కొంది. పీఓజేకేలోని రావల్ కోట్ , మిర్పూర్ ప్రాంతాల్లో ప్రాథమిక హక్కుల కోసం జరుగుతున్న నిరసనలపై పాకిస్థాన్ భద్రతాదళాలు జరిపిన కాల్పుల్లో గత రెండు రోజుల్లో పలువురు మరణించినట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో ఎంఈఏ ఈ విధంగా ఘాటుగా స్పందించింది.

పీఓకేలో నిరసనలు

మానవ హక్కులను నిరాకరించడానికి వ్యతిరేకంగా పీఓకే ప్రజలు గత 52 రోజులుగా నిరసనలు చేస్తున్నారు. అరెస్టు చేసిన వారిని విడుదల చేయాలని, రసనకారులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని, ఇతర డిమాండ్లను అంగీకరించాలని డిమాండ్ చేస్తున్నారు. జాయింట్ అవామీ యాక్షన్ కమిటీ అధికారుల మధ్య సోమవారం జరిగిన చర్చలు విఫలం కావడంతో, వేలాది మంది ప్రజలు ముజఫరాబాద్ వైపు మార్చ్ కు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో రావల్ కోట్ లో పాక్ దళాలు జరిపిన విచక్షణారహిత కాల్పులను ఖండించారు. రావల్ కోట్ లో పాక్ దళాలు జరిపిన కాల్పుల్లో సుమారు 14 మంది మరణించగా, చాలా మంది తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. దీనితో జూన్ 5 నుంచి జులై 28 మధ్య మరణించిన నిరసనకారుల సంఖ్య 67కు చేరిందని జేఏఏసీ చెప్పింది. మరణించిన వారిని 'అమరవీరులు'గా పేర్కొంటూ, తమ ఉద్యమాన్ని కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేసింది. మరోవైపు పాక్ నిర్వహిస్తున్న ఎన్నికలు ప్రజా సంకల్పాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని పీఓజేకే నాయకులు ఆరోపిస్తున్నారు. అరెస్టులు, బెదిరింపులు, భారీ భద్రతా మోహరింపుల ద్వారా అధికారులు ప్రజలను భయపెడుతున్నారని అన్నారు. మరోవైపు రావల్ కోట్ లో నిరసనకారులపై పాక్ భద్రతా దళాలు జరిపిన మారణకాండపై తక్షణమే, స్వతంత్ర, పారదర్శక విచారణకు ఆదేశించాలని అమ్నెస్టీ ఇంటర్నేషనల్ పాకిస్థాన్ అధికారులను కోరింది.

## యాంటీ పేపర్ లీక్ బిల్లుకు లోక్‌సభ గ్రీన్ సిగ్నల్ - విపక్షాల నినాదాల మధ్య ఆమోదం

మొదటి పేజి తరువాయి

ఇందుకు సంబంధించి బిల్లులో నిబంధనలు రూపొందించామని తెలిపింది.

రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాషను వాడారు: జితేంద్రసింగ్

అంతకుముందు పీఎంవో సహాయమంత్రి జితేంద్రసింగ్ యాంటీ పేపర్ లీక్ బిల్లుపై జరిగిన చర్చకు సమాధానం ఇచ్చారు. చర్చ సందర్భంగా విపక్షాలు చేసిన ఆరోపణలను ఆయన తిప్పికొట్టారు. ఇప్పటివరకు 152 సార్లు పేపర్ లీక్‌లు జరిగాయన్న కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ ఆరోపణలకు ఆధారమే లేదని అన్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తున్నాయని జితేంద్రసింగ్ అన్నారు. రాహుల్ వ్యాఖ్యలు చూస్తే సభా సంప్రదాయాలపై ఆయనకు అవగాహన లేదని రుజువవుతోందన్నారు. రాహుల్‌గాంధీ అప్రజాస్వామిక భాష వాడారని దుయ్యబట్టారు. "ప్రతిపక్షాలను చూస్తుంటే ఈ దృశ్యం చాలా నిరాశ కలిగించేలా ఉంది. ఇంతటి ముఖ్యమైన బిల్లుపై చర్చ జరుగుతున్నప్పుడు ప్రధాని మోదీ చిత్తశుద్ధితో, ఎంతో సున్నితత్వంతో ఈ బిల్లును సభలోకి తీసుకొచ్చినప్పుడు సీరియస్‌గా చర్చించి, సలహాలు ఇవ్వడానికి బదులు రాజకీయం చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రతిపక్ష నేత ప్రవర్తన చూసి నేను ఆశ్చర్యపోతున్నాను. రాహుల్ గాంధీ అప్రజాస్వామిక భాష వాడారు. ఆయన వాడిన పదాలు సభా సంప్రదాయాలకు విరుద్ధమైనవి. అంతేకాదు అది ఎంతటి అన్‌పార్లమెంటరీ పదమంటే ఆ పదాన్ని నేను నా నోటితో ఉచ్చరించలేను. ఒకవేళ ఏ వ్యక్తైనా లేదా గౌరవసభ్యుడైనా తనను తాను 'ఇడియట్' అనుకున్నప్పటికీ, ఆ పదాన్ని ఇక్కడ వాడకూడదు. సభ వెలుపల వెళ్లి అనవచ్చు కానీ, సభలో అనటానికి వీల్లేదు. ప్రతిపక్ష నేతకు ఇలాంటి పార్లమెంటరీ నిబంధనల గురించి అవగాహన లేకపోవడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది."

### జితేంద్రసింగ్, పీఎంవో సహాయ మంత్రి

కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు- మేజిస్ట్రేట్ ఇస్తారు: జితేంద్రసింగ్ కాల్పుల ఆదేశాలపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను జితేంద్ర సింగ్ ఖండించారు. "కాల్పుల ఆదేశాలను మంత్రి ఇవ్వరు మేజిస్ట్రేట్ ఇస్తారు. అసలు కాల్పులు జరగనే లేదు. బాష్పవాయువు ప్రయోగించారు. కాల్పులు జరగకపోతే ఆదేశాలు ఇచ్చారనే మాటకు అర్థం లేదు. హోంమంత్రి విదేశాలకు వెళ్లారని ఆరోపణలు చేస్తున్నారు. హోంమంత్రి విదేశాలకు వెళ్లినట్లు మాకెలాంటి సమాచారం లేదు. అవాస్తవాలు చెప్పి సభ నుంచి వెళ్లడం బాధ్యతాయుతం కాదు. ప్రధాని నివాసం ముందు బైఠాయించి నిరసన తెలపడం సమంజసం కాదు. ప్రధాని నివాసం ముందు నిరసన సముచితం కాదని చెప్పినా పట్టించుకోలేదు. 150 సార్లు పేపర్లు లీక్ అయ్యాయని ప్రియాంక గాంధీ ఆరోపించారు. అన్నిసార్లు పేపర్ లీక్ అయ్యాయనేందుకు ఎలాంటి ఆధారాలు లేవు. 150 సార్లు పేపర్ లీక్ వల్ల 750 కోట్ల విద్యార్థులపై ప్రభావం పడిందన్నారు. దేశ జనాభాను ప్రపంచ జనాభాతో పోల్చి ప్రియాంక చెప్పారు. ఎన్‌డీఏ హయాంలో 30 శాతం మేర ఉన్నత విద్యాలయాలు పెరిగాయి. ఎన్‌డీఏ హయాంలో 763 యూనివర్సిటీల నుంచి 1293కి పెంచాం." అని జితేంద్ర సింగ్ అన్నారు.

### గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష

పబ్లిక్ ఎగ్జామ్స్ సవరణ బిల్లు-2026ను ఇంతకుముందు కేంద్రం ప్రతిపాదించింది. పరీక్షల్లో అక్రమ పద్ధతులను అవలంబిస్తే కనీసం 5 ఏళ్ల నుంచి గరిష్టంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్ష విధించేలా చట్టంలో మార్పులు ప్రతిపాదించింది. జరిమానాను 10 లక్షల నుంచి 50 లక్షలకు పెంచేందుకు ప్రతిపాదన చేసింది. సర్వీస్ ప్రొవైడర్స్‌కి విధించే జరిమానాను కోటి నుంచి 5 కోట్లకు పెంచుతూ నిబంధన చేర్చింది. పరీక్షల నుంచి సర్వీస్ ప్రొవైడర్స్‌ని నిషేధించే కాలాన్ని 4 ఏళ్ల నుంచి 8 ఏళ్లకు పొడిగిస్తూ ప్రతిపాదన చేసింది. నేరం రుజువైతే, కంపెనీ డైరెక్టర్లు లేదా ఉన్నతాధికారులకు కనీసం 5 ఏళ్ల జైలు శిక్ష, 5 కోట్ల వరకు జరిమానా విధించనున్నారు. వ్యవస్థీకృత పరీక్షా కుంభకోణాలకు సంబంధించి శిక్ష, జరిమానాల్లో కూడా కేంద్రం మార్పులు ప్రతిపాదించింది. కనీస శిక్షను 5 ఏళ్ల నుంచి 7 ఏళ్లకు, కనీస జరిమానాను కోటి నుంచి 10 కోట్లకు పెంచింది. పరీక్షా కుంభకోణాలపై దర్యాప్తు చేయడానికి ప్రత్యేక టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించింది. పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థ లేదా టాస్క్ ఫోర్స్ మొత్తం దర్యాప్తును 2 నెలల్లోపు పూర్తి చేసేలా మార్పులు ప్రతిపాదించింది.

## అభివృద్ధి సంక్షేమం కరపత్రాలను పంపిణీ చేస్తున్న విక్కుర్తి యాస

## ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి



అవనిగడ్డ జులై 30 : అవనిగడ్డ నియోజకవర్గంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జ్ విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కూటమి ప్రభుత్వం సంక్షేమ విజయాలు, రెండు ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం. పేరుతో నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో గురువారం విక్కుర్తి పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో విక్కుర్తి పాల్గొని, కరపత్రాలను పంపిణీ చేశారు. అవనిగడ్డ పంచాయతీలోని ఒకటవ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు రెండు సంవత్సరాల నుంచి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని విక్కుర్తి విపులంగా వివరించారు. ఈ సందర్భంగా విక్కుర్తి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యువనేత నారా లోకేష్ సూచనల మేరకు అవనిగడ్డ నియోజకవర్గంలోని 6 మండలాలలో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ల సారధ్యంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. అవనిగడ్డ నియోజకవర్గంలో జరుగుతున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, విక్కుర్తి రాంబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బండే రాఘవ, న్యాయవాది విక్కుర్తి రామకృష్ణ, అశ్వరావుపాలెం నీటి సంఘాల అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు, పరుచూరి దుర్గాప్రసాద్, అవనిగడ్డ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు కంచర్ల ఆనంద్,దేగల రాఘవ, మెగావత్తు గోపి, లుక్కా శ్రీనివాసరావు, నాగిడి రాంబాబు, లింగం బాబురావు, జటావత్తు శ్రీను, పిరాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణం నిర్వహిస్తున్న జూపూడి వీరబాబు లావణ్య దంపతులు అంగరంగ వైభవంగా

**శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం**



అవనిగడ్డ జులై 30 : శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు, గురువారం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని శ్రీ కోదండ రామాలయం శ్రీ దేవి శ్రీ భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవార్ల దేవాలయ సముదాయం, 7వ వార్డు లోని ప్రాంగణంలో ప్రతి నెల నిర్వహించే శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణ నడుమ నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారి కళ్యాణం తిలకించి తీర్థ అన్న ప్రసాదాలను స్వీకరించారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ ప్లాస్టిక్ రహితంగా స్టీల్ ప్లేట్లు గ్లాసుల ను ఉపయోగించి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ ఎన్ ఆర్ వి సేవాసమితి దేశ అన్నపూర్ణమ్మ. బెజవాడ ధన సురేష్. కొల్లిపర్ర రాధాకృష్ణ. విశ్వం శెట్టి శ్రీనివాస్. చెన్నగిరి లోకేష్. కోడూరు పవన్. వేముల నరేష్. ఆరవ శ్రీనివాసరావు లతోపాటు పలువురు పాల్గొని సేవలను అందించారు,

## సారే సమర్పిస్తున్న భక్తులు

## అమ్మవార్లకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలు సమర్పణ



అవనిగడ్డ జులై 30 : దివిసీమకు కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న గ్రామ దేవత శ్రీ లంకమ్మమ్మ వారికి గురువారం ఆరో వార్డు నుండి మహిళా భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపుగా తీన్మార్ డప్పు కోలాటాల నడుమ భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సరే సమర్పించారు. ఏడో వార్డులోని శ్రీదేవి భూదేవి అమ్మవార్లకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి సీతమ్మ తల్లికి దేసు అన్నపూర్ణమ్మ సంకల్పంతో వారి నేతృత్వంలో భక్తుల అందరి చేతుల మీదుగా ఘనంగా ఆసాడసారే సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు ఆయా అమ్మవార్లకు పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన వస్త్రాలు సమర్పించి పసుపు కుంకుమ చలిమిడి వడపప్పు లతోపాటు పలు రకాల స్వీట్లు. పూలు పళ్ళతో సరే సమర్పించారు. భక్తులకు కావాల్సిన ఏర్పాట్లను లంకమ్మ అమ్మవారి దేవస్థానంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు ఆలయ చైర్మన్ అన్నపురెడ్డి వెంకట స్వాములు స్వయంగా పర్యవేక్షించగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ఎస్ వి ఎస్ ఆర్ వి సేవాసమితి స్వయంగా పర్యవేక్షించింది,

## నేడే సర్వసభ్య సమావేశం

అవనిగడ్డ జులై 30 : శుక్రవారం ఉదయం10 గంటలకు అవనిగడ్డ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు అయిన తుంగల సుమతీదేవి అధ్యక్షతన సమావేశ మందిరంలో జరుగుతుందని ఈ సమావేశానికి అన్ని శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని మండల్ పరిషత్ అభివృద్ధి అధికారిని ఎం మరియాదేవి గురువారం ఒక ప్రకటనలో కోరారు. సర్వసభ్య సమావేశానికి 27 శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి సమాచారంతో నిర్ణయించిన సమయానికి హాజరు కావాలని ఆమె కోరారు,

## కృష్ణా--పెన్నార్ నదుల అనుసంధానానికి కేంద్రం కీలక ముందడుగు ....ఎంపీ బాలశౌరి

**డి పి ఆర్ పూర్తయింది, 6 సార్లు చర్చలు – లోక్‌సభలో ఎంపీ వల్లభనేని బాలశౌరి**



మచిలీపట్నం : కృష్ణా--పెన్నార్ నదుల అనుసంధాన ప్రాజెక్టు సాధ్యాసాధ్యాల నివేదిక 2022లోనే పూర్తయిందని, సమగ్ర ప్రాజెక్టు నివేదికను 2024 జనవరిలో రాష్ట్రాలకు పంపామని కేంద్ర జలశక్తి శాఖ లోక్‌సభలో తెలిపింది. పార్లమెంట్‌లో మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి అడిగిన ప్రశ్నకు కేంద్ర జలశక్తి శాఖ సమాధానమిస్తూ, కృష్ణా(నాగార్జునసాగర్)--పెన్నార్(సోమశిల) లింక్ గోదావరి(ఇంచంపల్లి)--కావేరి ప్రాజెక్టులో భాగమని పేర్కొంది. ఈ ప్రాజెక్టులో గోదావరి--కృష్ణా, కృష్ణా--పెన్నార్, పెన్నార్--పాలార్--కావేరి అనే మూడు ప్రధాన అనుసంధానాలు ఉన్నాయని తెలిపింది. డి పి ఆర్ ను 2024 జనవరిలో సంబంధిత రాష్ట్రాలకు పంపిందని, రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కోసం ఇప్పటికే 6 అంతర్రాష్ట్ర సమావేశాలు నిర్వహించినట్లు వెల్లడించింది. ఈ సందర్భంగా ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ, ఏపీ దీర్ఘకాలిక నీటి అవసరాలకు ఈ ప్రాజెక్టు కీలకమన్నారు. రాష్ట్రాల మధ్య త్వరగా ఏకాభిప్రాయం సాధించి అమలు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఈ ప్రాజెక్టు అమలైతే రాయలసీమ, దక్షిణ ఏపీకి సాగు, తాగునీటి రంగాల్లో పెద్ద మేలు జరుగుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఇంగళదహాళ్‌లో ఘనంగా "ఇంటింటికి కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు" కార్యక్రమం..!

**ఆలూరు టీడీపీ ఇంచార్జ్ వైకుంఠం జ్యోతి ఆదేశాల మేరకు...**

**టీడీపీ సీనియర్ నాయకుడు ఈబిజీ గోవింద్ గౌడ్ ఆధ్వర్యంలో...**



హొళగుంద జులై30: శివసూర్య న్యూస్: ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జివర్యులు శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి ఆదేశాల మేరకు, హొళగుంద మండలం ఇంగళదహాళ్ గ్రామంలో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ఈబీజీ గోవింద్ గౌడ్ గారి ఆధ్వర్యంలో "ఇంటింటికి కూటమి ప్రభుత్వ సంక్షేమ విజయాలు" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. భూత్ ఇన్‌చార్జ్ 51 శ్రీకాంత్ రెడ్డి పరిధిలోని భూత్ నెం.52 హనుమంతు ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.



ఈ సందర్భంగా రూ.4,000 సామాజిక పింఛన్, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్న క్యాంటీన్లు తదితర ప్రజా సంక్షేమ పథకాల గురించి అవగాహన కల్పిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ, "కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సంక్షేమం, అభివృద్ధి రెండూ గ్రామ స్థాయిలో కనిపిస్తున్నాయి. ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఇదే" అని తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ ఈబీజీ గోవింద్ గౌడ్ గారు, గ్రామ ప్రజలు తెలిపిన ప్రతి సమస్యను ఆలూరు నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి వైకుంఠం జ్యోతి గారి దృష్టికి వెంటనే తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు యారిస్వామి గారు, జనసేన మండల కన్వీనర్ అశోక్ గారు, బిజెపి మండల కన్వీనర్ ప్రసాద్, గారు, హుస్సేన్ పీర గారు, బాగోడి రాము గారు, సింధువలం మలి గారు, రామన్జీ గారు, టీడీపీ యువనాయకుడు ఈబీజీ రాజేంద్ర గౌడ్ గారు,టిడిపి మైనార్టీ మండల అధ్యక్షులు ముల్లా మొయిన్ గారు, వెంకటేష్ గారు, కో క్లస్టర్ రారవి సిద్దు,పవన్, 34 భూత్ ఇంచార్జ్ మలయ్య ,కానయ్య, జన సేన వెంకటేష్, టీడీపీ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటాం - సీతారామిరెడ్డి



మంత్రాలయం,శివసూర్య,జూలై 30: ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని వైసిపి రాష్ట్ర నేత, కార్యనిర్వాహక సభ్యుడు సీతారామిరెడ్డి అన్నారు. కష్టంలో ఉన్న కార్యకర్తలను ఆదుకునే బాధ్యత పార్టీదేనని స్పష్టం చేశారు.మంత్రాలయం మండల కేంద్రానికి చెందిన వైసిపి సీనియర్ కార్యకర్త మురారి రమేష్ శెట్టి కాలికి గాయమై ఆపరేషన్ చేయించుకున్నారు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న రమేష్ శెట్టిని సీతారామిరెడ్డి గురువారం కలిసి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రమేష్ శెట్టి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ధైర్యంగా ఉండాలని, పార్టీ అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.కార్యకర్తల సంక్షేమే తమ ప్రధాన లక్ష్యమని, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు జనార్దన్ రెడ్డి, మంత్రాలయం మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రాలయంలో శ్రీ రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్న వైసిపి నేత సీతారామిరెడ్డి



మంత్రాలయం,శివసూర్య, జూలై 30: మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనార్థం వైసిపి రాష్ట్ర నేత, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యుడు సీతారామిరెడ్డి గురువారం క్షేత్రానికి విచ్చేశారు. ఆయనకు శ్రీ మఠం పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ ఐ.పి. నరసింహమూర్తి ఆలయం వద్ద ఘన స్వాగతం పలికి, ఆలయ సంప్రదాయాల మేరకుస్వాగతించారు. అనంతరం సీతారామిరెడ్డి ముందుగా గ్రామదేవత శ్రీ మాంచాలమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి విశేష కుంకుమార్చన నిర్వహించి మంగళ హారతులు ఇచ్చారు. భక్తులకు, ప్రజలకు మంచి జరగాలని ప్రార్థించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామి వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ మఠం అర్చకులు సీతారామిరెడ్డికి వేదాశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆయన వెంట వైసిపి సీనియర్ నాయకుడు జనార్దన్ రెడ్డి, మంత్రాలయం మేజర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, వడ్డే నారాయణ, వైస్ ఎంపీపీ పులి కుక్క రాఘవేంద్ర, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## మహిళల అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు.




నందవరం, శివసూర్య,జూలై 30: అమాయకులైన మహిళలకు మాయమాటలు చెప్పి, వారిని అక్రమ మార్గాల్లో తరలించి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎమ్మిగనూరు జెసి జె కోర్టు జడ్జి పి.హేమ అన్నారు. గురువారం కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం నందవరం గ్రామంలో జాతీయ మహిళల అక్రమ రవాణా నిర్మూలన దినోత్సవం సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మహిళలను మాయమాటలు చెప్పి వారిని అక్రమంగా ఇతర దేశాలకు తీసుకెళ్లి విక్రయించడం, వారితో తప్పుడు పనులు చేయించడం లాంటి పనులు చేస్తే అలాంటి వారికి కఠిన శిక్షలు ఉంటాయన్నారు. అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో మహిళలు అన్ని విషయాలపై అవగాహనలు కలిగి ఉండాలని సూచించారు. ఇలాంటి సంఘటనలు ప్రజల దృష్టికి వేస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించి వారిని కాపాడాలని కోరారు. అలాగే ఈ మధ్యకాలంలో సైబర్ నేరాలు ఎక్కువ ఉన్నాయని వాటిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమమే కూటమి లక్ష్యం: తెదేపా నేతలు

**-- రెండేళ్ల నమ్మకం ఇంటింటికి టిడిపి కార్యక్రమం**



నందవరం,శివసూర్య,జులై 30: అభివృద్ధి,సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందవరం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ ధర్మపురం గోపాల్,తెదేపా మండల నాయకులు రైస్ మిల్ నారాయణరెడ్డి లు పేర్కొన్నారు.నందవరం మండలం హాలహర్వి గ్రామంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి ఆదేశాల మేరకు 2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి,సంక్షేమం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు ఇంటింటికీ (డోర్ టు డోర్) తిరుగుతూ కూటమి ప్రభుత్వం గత రెండు సంవత్సరాల్లో అమలు చేసిన సంక్షేమ పథకాలు,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.సంక్షేమం భవిష్యత్తుకు భరోసా అన్ని ప్రాంతాల అభివృద్ధి అనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను వివరించి,కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత బలోపేతం చేసేలా అవగాహన కల్పించారు. ఎమ్మెల్యే బీవీ నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి మరింత కృషి కొనసాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న,క్లస్టర్ కో ఇన్చార్జి నాగరాజు,టిడిపి మండల కార్యదర్శి ప్రభుదాసు,బూత్ కన్వీనర్లు రాఘవేంద్ర,హరి కృష్ణ,టిడిపి నాయకులు జగన్నాథ్ రెడ్డి,గోవిందు, సురేష్,చిన్న దావీదు,రాగప్ప,ఎర్రం నాయుడు,కాసిం,ఏసేపు,యంకన్న,బుడ్డ రంగన్న,ఆంథ్రయ్య, ఉరుకుంద,జి దుబ్బన్న, వెంకటరాముడు,కార్పెంటర్ కాజా,బోయ రవి,టైలర్ మాబు,రామకోటి, వెంకటేష్, గాలి సంసోను,కల్లు గోవిందు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## జగన్నాథపురంలో ఆషాడ సారె సమర్పణ - సుభద్రాదేవికి మహిళల పూజలు

**ఆషాడ మాసంలో సుభద్రాదేవికి సారె – జగన్నాథ ఆలయంలో భక్తి పారాయణం**

మచిలీపట్నం : ఆషాడ మాసం సందర్భంగా జగన్నాథపురంలోని శ్రీ జగన్నాథ స్వామి ఆలయంలో సుభద్ర, బలరామ సహిత స్వామివారికి మహిళా భక్తులు ఆషాడ సారె సమర్పించారు.ఆషాడ మాసంలో భాగంగా స్థానిక జగన్నాథ స్వామి ఆలయంలో మహిళా భక్తులు సుభద్రాదేవికి ఆషాడ సారెను సమర్పించారు. ఈ సందర్భంగా మహిళలు జగన్నాథ అష్టకాన్ని 27 సార్లు పారాయణం చేశారు. అనంతరం సారె సమర్పించిన అమ్మవారి ప్రసాదంతో పాటు దేవస్థానం ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండవేటి మురళీకృష్ణ, ప్రధాన అర్చకులు బృందావనం సుధీర్ ఆచార్యులు, చైర్‌పర్సన్ గంపల దుర్గాభవాని, కమిటీ సభ్యులు మాదిరెడ్డి అంజిబాబు, ఘంటసాల అనురాధ, తమ్మన మల్లేశ్వరి, పి.జంగాల సుదర్శన, దేవగుప్తపు భారతి, దేవగుప్తపు సత్యవాణి, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికీ కూటమి ప్రభుత్వం సాధించిన విజయాలను తీసుకెళ్తున్న తెలుగుదేశం పార్టీ

**ప్రజల ఆదరణే కూటమి ప్రభుత్వానికి అతిపెద్ద బలం .... గోపు సత్యనారాయణ**

మచిలీపట్నం : తెలుగుదేశం పార్టీ క్యాలెండర్ కార్యక్రమాల్లో భాగంగా నిర్వహిస్తున్న డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం నాలుగో రోజు మచిలీపట్నం నియోజకవర్గంలోని కానూరు గ్రామం 1, 2, 3, 4 బూత్‌లలో కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా కలిసి కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. పేదలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు సహా అన్ని వర్గాల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ప్రజల జీవితాల్లో తీసుకొచ్చిన మార్పులను వివరించారు. ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజల్లో విశేష ఆదరణ కనిపిస్తోందని, ఆ విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడమే డోర్ టు డోర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ప్రతి కార్యకర్త ప్రజలకు పార్టీకి మధ్య వారధిగా నిలిచి ప్రభుత్వ విజయాలను ఇంటింటికీ చేర్చాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో కూడా మచిలీపట్నం నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి బూత్‌లో ఈ కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా నిర్వహించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జి మినవల్లి నాగేశ్వరరావు, జి. రవి, సీహెచ్. సత్యం, దాసి విజయ్ కుమార్, జి. ప్రభాకర్, వీరవల్లి శ్రీను, దుర్గ, వై. ఈశ్వరరావు, పి. నాగరాజు, బసవాని ఏడుకొండలు, బసవాని రమేష్, జయరాజు, పీత రాము, మోపిదేవి కృష్ణ, బొట్ల సాయి, రాజులపాటి బాబీ, షేరు సుబ్రహ్మణ్యం, నడకదుటి జోజిబాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మచిలీపట్నం పేరుతో జంతర్గామి విధ్వంసక నౌక నిర్మాణంపై మంత్రి కొల్లు రవీంద్ర హర్షం

**బందరు ప్రజల ఆత్మగౌరవాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపునిచ్చినందుకు ధన్యవాదాలు**

మచిలీపట్నం : గేట్ వే ఆఫ్ మారవతిగా నిర్మితమవుతున్న 'మచిలీపట్నం పోర్టు' పేరుతో కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ సంస్థ ఓ భారీ జలాంతర్గామి విధ్వంసక నౌకను నిర్మించడం హర్షణీయం.భారత నౌకాదళం కోసం కేంద్రం నిర్మిస్తున్న ఎనిమిది జలాంతర్గామి విధ్వంసక నౌకలలో ఒకటి మచిలీపట్నం పేరుతో నిర్మించడం ఎంతో సంతోషకరం.ఈ నౌకను తూర్పు తీరంలో సముద్ర అంతర్భాగంలో నిఘా ఉంచేందుకు, జలాంతర్గాముల విధ్వంసానికి, తక్కువ శ్రేణి సముద్ర కార్యకలాపాలకు వినియోగించనున్నారు. మచిలీపట్నం పేరును జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా భారీ యుద్ధ నౌకను నిర్మించడం బందరు ప్రజలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను. అని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

## నౌకాదళం యుద్ధనౌకకు మచిలీపట్నం నామకరణం.

**ఇది చారిత్రక నిర్ణయం అన్న మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్**

కృష్ణాజిల్లా : సముద్ర వాణిజ్య వారసత్వానికి ప్రతీక అయిన మచిలీపట్నం పేరును భారత నౌకాదళం అత్యాధునిక యుద్ధ నౌకకు పెట్టడం చరిత్రలో నిలిచిపోయే నిర్ణయమని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేద వ్యాస్ అభిప్రాయపడ్డారు. ఈ మేరకు ఆయన శుక్రవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేసారు.ప్రతి కృష్ణా జిల్లా లోని ప్రతి ఉక్కరికీ గర్వకారణం అన్నారు. నౌకాదళం కోసం నిర్మిస్తున్న 'మచిలీపట్నం' సబ్ మరైన్ వార్ఫేర్ షాల్లో వాటర్ క్రాఫ్ట్ ప్రారంభం కావడం దేశ తీర భద్రతను మరింత బలోపేతం చేసే ఆలోచన అని వ్యాస్ ప్రసంశించారు. ఎనభై శాతానికి పైగా స్వదేశీ సాంకేతికతతో రూపొందుతున్న ఈ నౌక ఆత్మనిర్భర్ భారత్ దిశగా భారత రక్షణ రంగం సాధిస్తున్న పురోగతికి నిదర్శనం అని బూరగడ్డ పేర్కొన్నారు. మచిలీపట్నం పేరును జాతీయ స్థాయిలో మరింత గర్వంగా నిలబెట్టిన భారత నౌకాదళానికి రక్షణ మంత్రిత్వ శాఖకు వేద వ్యాస్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## విక్కుర్తికి అభినందనల వెల్లువ

కృష్ణాజిల్లా : అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నూతన ఇంచార్జ్‌గా నియమితులైన విక్కుర్తి వెంకట శ్రీనివాసరావుకు అభినందనల వెల్లువ కొనసాగుతోంది. గురువారం అవనిగడ్డలోని ఆయన నివాసానికి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విక్కుర్తి వెంకట శ్రీనివాసరావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. పార్టీ పట్ల ఆయనకున్న నిబద్ధత, నాయకత్వ లక్షణాలను కొనియాడిన నాయకులు, ఆయన సారథ్యంలో అవనిగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు పార్టీ శ్రేణుల సంక్షేమం కోసం సమష్టిగా కృషి చేస్తానని విక్కుర్తి వెంకట శ్రీనివాసరావు పేర్కొన్నారు. పార్టీ అధిష్ఠానం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతానని ఆయన స్పష్టం చేశారు.

# సెస్‌ల లక్ష్యం నీరుగారుతోందా?



కేంద్రం సెప్టెంబర్ 22 నుంచి కొత్త జీఎస్టీ శ్లాబులను అమలు చేస్తున్న నేపథ్యంలో సెస్‌లను సవ్యంగా ఉపయోగించుకోవడం పట్ల ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. సెస్‌లు.. నిర్దిష్ట ప్రయోజనాల కోసం ప్రభుత్వం విధించే అదనపు పన్నులు. అయితే వీటి వినియోగంపై పారదర్శకత చాలా కాలంగా చర్చకు దారితీస్తోంది. విద్య, ఆరోగ్యం లేదా మౌలిక సదుపాయాలు వంటి ప్రజా సంక్షేమం కోసం నిధులకు ఉద్దేశించినవే ఈ సెస్‌లు. చాలా సేవలపై ప్రభుత్వం విధిస్తున్న సెస్‌లు వాటికి ఉద్దేశించిన ప్రయోజనాన్ని అందించడంలో విఫలమవుతున్నాయనే వాదనలున్నాయి.

### రాష్ట్రాలను పక్కదారి పట్టించే సాధనంగా..

ఇతర పన్నుల మాదిరిగా కాకుండా, ఆదాయశాఖ నియమాల ప్రకారం.. సెస్‌లు, సర్‌ఛార్జీలు రాష్ట్రాలతో పంచుకునేందుకు వీలుండదు. వీటిపై పూర్తి అధికారం కేంద్రానిదే. వాస్తవానికి దశాబ్దాల నుంచి సెస్‌లు వివిధ విభాగాల్లో పెరుగుతూ వస్తున్నాయి. 2018 అధ్యయనం ప్రకారం.. 1944 నుంచి 44 విభిన్న సెస్‌లను గుర్తించారు. 2017లో జీఎస్టీని ప్రారంభించినప్పుడు 26 సెస్‌లను రద్దు చేసి, ఉన్నవాటిలో కొన్నింటి రేట్లను పెంచారు. ఈ సెస్‌ల్లో రాష్ట్రాల ఆదాయ లోటును భర్తీ చేయడానికి సిన్ గూడ్స్, లగ్జరీ వస్తువులపై వసూలు చేసే పరిహార సెస్ (జీసీసీ) ఒక్కదాన్ని మాత్రమే రాష్ట్రాలతో పంచుకుంటున్నారు.

### పర్యవేక్షణ కరవు..

రాజ్యాంగంలోని ఆర్టికల్ 270, 271 సెస్‌లను ప్రస్తావించినప్పటికీ వాటి వినియోగం అస్పష్టంగా ఉంది. సెస్‌ల నుంచి సమకూరే నిధులు కన్సాలిడేటెడ్ ఫండ్‌కు కాకుండా పబ్లిక్ అకౌంట్ ఆఫ్ ఇండియాకు వెళ్తున్నాయి. ఈ యంత్రాంగం ద్వారా సెస్ నిధులను ఆయా విభాగాలు, విద్య, వైద్య?, ఇతర మౌలిక సదపాయాలు సృష్టించేందుకు కేటాయించాలి. కానీ బడ్జెట్ పరిశీలనలో వీటి ఊసే ఎత్తడం లేదనే వాదనలున్నాయి.

### ఆడిట్ చేయకపోతే అంతే సంగతులు..


కన్సాలిడేటెడ్ ఫండ్ కేటాయింపులతోపాటు పబ్లిక్ అకౌంట్ ఫండ్స్‌పై కఠినమైన పర్యవేక్షణ ఉండదనే అభిప్రాయాలున్నాయి. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) ఆడిట్ చేయకపోతే వీటిపై అసలు రివ్యూనే చేయరని కొందరు భావిస్తున్నారు. ఇటీవల కాగ్ నివేదిక ఈ సమస్యను హైలైట్ చేసింది. 2024 ఆర్థిక సంవత్సరంలో కేంద్రం సెస్‌లు, సర్‌ఛార్జీల నుంచి రూ.4.88 లక్షల కోట్లు సేకరించింది. ఇది స్థూల పన్ను ఆదాయంలో 14 శాతంగా ఉంది. అయితే ఇందులో రూ.3.57 లక్షల కోట్లు సెస్ ద్వారానే సమకూరింది. అయినప్పటికీ ఈ నిధులను నిబంధనల ప్రకారం ఉద్దేశించిన ప్రయోజనాల కోసం ఉపయోగించారా.. లేదా.. అనే దానిపై పారదర్శకత లోపించిందని ఆర్థిక నిపుణులు అంటున్నారు. చమురుపై విధిస్తోన్న సెస్ ద్వారా 2024 ఆర్థిక సంవత్సరంలో రూ.2.95 లక్షల కోట్లు సమకూరింది. అందులో కేవలం రూ.902 కోట్లు మాత్రమే చమురు పరిశ్రమ అభివృద్ధి నిధి కు బదిలీ చేశారు.




# మార్స్‌పై గతంలో జీవం!

## మరింత బలమైన ఆధారాలను గుర్తించిన నాసా రోవర్

కేప్ కనావెరల్(యూఎస్): అంగారకునిపై కోట్ల సంవత్సరాల క్రితం జీవం మనుగడ ఉండేదన్న వాదనలకు మరింత బలం చేకూరేలా అక్కడి నాసా 'పర్సివరెన్స్'రోవర్ ఒక శిలాజం ఆనవాళ్లను గుర్తించింది. వందల కోట్ల సంవత్సరాల క్రితం ప్రవహించి ఎండిపోయిన ఒక నది ఒడ్డున ఉన్న ఒక శిలపై ప్రత్యేకమైన గుర్తులను పర్సివరెన్స్ రోవర్ కనిపెట్టింది. భూమి మీద మాత్రమే కనిపించే కొన్ని ప్రత్యేక మూలకాల రసాయన, భౌతిక చర్యల కలయికగా ఏర్పడే 'లెపర్డ్‌స్పాట్స్' ను అక్కడ గుర్తించారు. ఆ గుర్తుల్లో అధిక ఇనుప ధాతువు జాడలున్నాయి. నీటి పీల్చుకున్న ఐరన్ ఫాస్ఫేట్(వివియనైట్), గ్రెగైట్(ఐరన్ సల్ఫైడ్)లను దానిపై కనిపెట్టారు. శిథిలమైన కర్బన పదార్థాల్లో వివియనైట్ ఉంటుంది. అలాగే చిన్నపాటి జీవులు సైతం గ్రెగైట్‌ను ఉత్పత్తిచేస్తాయి. ఈ లెక్కన ప్రాచీన జీవికి సంబంధించిన జాడగా ఈ 'లెపర్ట్ స్పాట్'ను భావించవచ్చని నాసా తాత్కాలిక అడ్మినిస్ట్రేటర్ సీన్ డఫీ వ్యాఖ్యానించారు.



# కంపెనీల్లో జెన్‌ఏఐ నిపుణుల కొరత..

- ప్రతి పదిమందిలో ఒక్కరికే అర్హతలు
- ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఏజెంట్ డిజైన్ నైపుణ్యాలకు డిమాండ్
- సీనియర్లకు రూ. 60 లక్షల వరకు ప్యాకేజీలు
- టీమ్‌లీజ్ డిజిటల్ సర్వే

న్యూఢిల్లీ: దేశీయంగా కృత్రిమ మేధ (ఏఐ) మార్కెట్ చాలా వేగంగా వృద్ధి చెందుతోంది. 2025లో 28.8 బిలియన్ డాలర్లకు చేరుతుందనే అంచనాలు నెలకొన్నాయి. కానీ నిపుణుల కొరతే పరిశ్రమకు ప్రధాన సమస్యగా మారింది. పది జెన్‌ఏఐ ఉద్యోగాలుంటే నైపుణ్యాలున్న అభ్యర్థులు ఒక్కరే ఉంటున్నారు. టీమ్‌లీజ్ డిజిటల్ రూపొందించిన నివేదికలో ఈ విషయాలు వెల్లడయ్యాయి. దీని ప్రకారం నిర్దిష్ట ప్రాంప్ట్ ఇంజినీరింగ్, ఎల్‌ఎల్‌ఎం సేఫ్టీ..ట్యూనింగ్, ఏఐ ఆర్కెస్ట్రేషన్, ఏజెంట్ డిజైన్, సిమ్యులేషన్ గవర్నెన్స్, ఏఐ కాంప్లయెన్స్, రిస్క్ ఆపరేషన్స్‌లాంటి ఏఐ నైపుణ్యాలకు అత్యధిక డిమాండ్ ఉంటోంది. గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు.. జనరేటివ్ ఏఐ ఇంజినీరింగ్, మెషిన్‌లెర్నింగ్ ఆపరేషన్స్‌లాంటి విభాగాల్లో కొత్త ప్రమాణాలు నెలకొల్పుతున్నాయి. సీనియర్లకు ఏటా రూ. 58-60 లక్షల వరకు ప్యాకేజీలు ఉంటున్నాయి.

### నివేదికలోని మరిన్ని విశేషాలు..

డిజిటల్ ఎకానమీలో ఏఐ, క్లౌడ్ ఉద్యోగాలకు డిమాండ్ భారీగా ఉంది. దానికి తగ్గట్లుగా నైపుణ్యాలున్న అభ్యర్థులు లభించక, తీవ్ర కొరత నెలకొంది. దీంతో తగిన అర్హతలున్న వారికి కంపెనీలు భారీ వేతనాలిస్తున్నాయి. జీసీసీల్లో సైబర్‌సెక్యూరిటీ, డేటా ఇంజినీరింగ్ ఉద్యోగుల వేతనాలు 2025-2027 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో వార్షికంగా వరుసగా రూ. 28 లక్షల నుంచి రూ. 33.5 లక్షలకు, రూ. 23 లక్షల నుంచి రూ. 27 లక్షలకు పెరగనున్నాయి. నాన్-టెక్ రంగాల్లోని టెక్ ఉద్యోగాలకు సంబంధించి ఐటీ సపోర్ట్, సంప్రదాయ తరహా సిస్టమ్స్ మెయింటెనెన్స్ విభాగాల్లో వేతనాలు వార్షికంగా రూ. 12 లక్షల స్థాయిలోనే స్థిరపడిపోయి ఉన్నాయి. పరిశ్రమ క్లౌడ్ నేటివ్, ఔట్‌సోర్స్‌డ్ సర్వీస్ మోడల్స్ వైపు మళ్లుతుండటాన్ని ఇది సూచిస్తోంది. ఏఐ మార్కెట్ ప్రస్తుతం హైపర్-గ్రోత్ దశలోకి అడుగుపెడుతోంది. ఏటా 45 శాతం వృద్ధితో 2025లో 28.8 బిలియన్ డాలర్లకు చేరుతుందనే అంచనాలు ఉన్నాయి. అయితే, ప్రతిభావంతుల కొరత తీవ్రంగా ఉంటోంది. ప్రతి పది జెన్‌ఏఐ ఉద్యోగాలకు అన్ని అర్హతలు కలిగిన ఇంజినీరు ఒకే ఒక్కరు ఉంటున్నారు. 2026 నాటికి ఏఐ టాలెంట్ అంతరాలు 53 శాతానికి పెరగనుంది. అలాగే క్లౌడ్ కంప్యూటింగ్‌లో డిమాండ్-సరఫరా మధ్య అంతరం 55-60 శాతానికి పెరగనుంది. ఉద్యోగులకు కొత్త నైపుణ్యాల్లో పెద్ద స్థాయిలో శిక్షణను కల్పించకుంటే, కంపెనీల వృద్ధి ఆకాంక్షలు నెరవేరని పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉంది. ఏఐ వినియోగమనేది జాబ్ మార్కెట్ల రూపురేఖలను గణనీయంగా మార్చేయనుంది. గ్లోబల్ విధులు నిర్వహించే 40 శాతం వరకు ఉద్యోగులపై తీవ్ర ప్రభావం పడనుంది. ఐటీ సర్వీసులు, కస్టమర్ ఎక్స్‌పీరియన్స్, బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్‌లాంటి రంగాల్లో ఇది మరింత ఎక్కువగా ఉంటుంది. అందుకే కంపెనీలు ఏఐ%-%ఫస్ట్ లెర్నింగ్ మోడల్స్, డిజిటల్ అక్షరాస్యతను పెంపొందించడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నాయి. భారత డిజిటల్ ఎకానమీలో ఉద్యోగాలు, నైపుణ్యాల్లో మార్పులకు ఇంజిన్లుగా వ్యవహరిస్తున్న జీసీసీలు, ఉద్యోగాల కల్పనకు సారథ్యం వహిస్తున్నాయి. 2025లో 22-25 శాతం మేర ఉద్యోగాలు కల్పించనున్నాయి. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్ విభాగాల్లో అత్యధికంగా కొలువులు ఉండనున్నాయి. 2027లో అందుబాటులోకి రాబోయే 47 లక్షల కొత్త టెక్ ఉద్యోగాల్లో గణనీయ సంఖ్యలో కొలువులను (12 లక్షలు) జీసీసీలే కల్పించనున్నాయి. ప్రధానంగా జెన్‌ఏఐ, ఇంజినీరింగ్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ విభాగాల్లో ఈ ఉద్యోగాలు ఉంటాయి. జీసీసీలు మెట్రో పరిధిని దాటి విస్తరిస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో 1,30,000-1,40,000 మంది తాజా గ్రాడ్యుయేట్లను రిక్రూట్ చేసుకోనున్నాయి. వీరిలో ఎక్కువ శాతం హైరింగ్ ద్వితీయ, తృతీయ శ్రేణి ఇంజినీరింగ్ క్యాంపస్‌లలో ఉండొచ్చు. వైవిధ్యానికి కూడా ప్రాధాన్యం పెరుగుతోంది. ఇప్పుడు టాప్ 20 జీసీసీల్లో 40 శాతం మంది సిబ్బంది మహిళలే ఉంటున్నారు. పరిశ్రమ సగటు కన్నా ఇది 1.5 రెట్లు అధికం. 2027 నాటికి భారత్‌లో 2,100 పైగా జీసీసీలు ఉంటాయి. వీటిలో 30 లక్షల మంది పైగా ఉంటారు.




# ఏఐకి మహిళా టెకీల జై..



## మెరుగైన అవకాశాలు కల్పిస్తుందని భరోసా
## నైపుణ్యాల్లో శిక్షణపై మరింతగా దృష్టి
## అప్నాడాట్‌కో నివేదిక

ముంబై: మెరుగైన అవకాశాలను దక్కించుకునేందుకు కృత్రిమ మేధ (ఏఐ) ఉపయోగపడుతుందని టెక్నాలజీ రంగంలో అత్యధిక శాతం మహిళలు విశ్వసిస్తున్నారు. జాబ్స్, కెరియర్ ప్లాట్‌ఫాం అప్నా డాట్‌కో నిర్వహించిన సర్వేలో 78 శాతం మంది ఈ అభిప్రాయం వ్యక్తం చేశారు. దీని ప్రకారం మహిళా టెకీలు ఏఐ ఆధారిత కెరియర్ల కోసం సన్నద్ధమవుతున్నారు. 58 శాతం మంది ఇప్పటికే ఉద్యోగాల్లో భాగంగానో లేదా ఏదైనా ప్రోగ్రాంలలో చేరడం ద్వారానో లేక స్వయంగానో ఏఐ/ఎంఎల్ నైపుణ్యాల్లో శిక్షణ పొందుతున్నారు. 24 శాతం మంది త్వరలోనే శిక్షణ పొందే యోచనలో ఉన్నారు. టెక్నాలజీ రంగంలో పని చేస్తున్న 11,300 మంది మహిళలు ఈ సర్వేలో పాల్గొన్నారు. ఇందులో అత్యధిక భాగం మహిళలు జెన్ జెడ్ విభాగానికి (పాతికేళ్ల లోపు వారు) చెందినవారే. వీరిలో 60 శాతం మంది ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు చెందిన వారు కాగా, మూడింట రెండొంతుల మంది సాధారణ కాలేజీల్లో చదివినవారే.



### ఏఐ సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌కి డిమాండ్..

సర్వేలో పాల్గొన్న వారిలో దాదాపు సగం మంది ఏఐ సాఫ్ట్‌వేర్ డెవలపర్లు కావాలనుకుంటున్నారు. అలాగే 19 శాతం మంది డేటా సైన్స్.. మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్), 14 శాతం మంది ప్రోడక్ట్ మేనేజ్‌మెంట్, 10 శాతం మంది రీసెర్చ్ ఉద్యోగాలపై దృష్టి పెడుతున్నారు. దీన్ని బట్టి చూస్తే ఏఐని ఏదో ఆషామాషీ ట్రెండ్‌గా కాకుండా సమాన అవకాశాలను కల్పించే దోహదకారిగా మహిళా టెకీలు భావిస్తున్నట్లు తెలుస్తోందని అప్నాడాట్కో వ్యవస్థాపకుడు నిర్మిత్ పారిఖ్ తెలిపారు. మరోవైపు, ఇప్పుడు పేరొందిన కాలేజీ నుంచి పట్టా పొందడం కన్నా ఏఐలో నైపుణ్యాలే చాలా ముఖ్యమని మూడింట రెండొంతుల టెకీలు భావిస్తున్నారు. జెన్ జెడ్ అమ్మాయిల్లో (22-25 ఏళ్ల వయస్సున్న వారిలో 62 శాతం మంది), ద్వితీయ-తృతీయ శ్రేణి పట్టణాల్లోని మహిళల్లో (74 శాతం మంది) ఈ భావన అత్యధికంగా ఉంది. మెట్రోల్లో ఇది 66 శాతం మందిలో ఉంది. ఏఐని అందిపుచ్చుకోవడంలో ఎదురవుతున్న సవాళ్ల విషయానికొస్తే.. నాణ్యమైన అవకాశాలు అందుబాటులో ఉండటం లేదని 42 శాతం మంది, బలమైన మెంటార్‌షిప్ లేదని 27 శాతం, అడ్వాన్స్‌డ్ ట్రైనింగ్ ఆప్షన్లు అవసరమని 19 శాతం మంది తెలిపారు.

# దక్షిణాదిన తొలి 'హంటర్‌హుడ్' ఫెస్టివల్!

## చెన్నైలో నిర్వహించిన రాయల్ ఎన్‌ఫీల్డ్
## ఆకట్టుకున్న హంటర్ 350 గ్రాఫైట్ గ్రే వేరియంట్
## కుర్రకారు కేరింతలతో డీజే, లోకల్ ర్యాప్ స్టార్స్ సందడి
## స్కేట్‌బోర్డింగ్, స్ట్రీట్ ఆర్టిస్టుల హల్‌చల్




దుగ్గు దుగ్గు బండిపై 'బుల్లెట్'లా దూసుకెళ్తున్న కుర్రకారు స్ట్రీట్ కల్చర్‌లోనూ దుమ్మురేపుతున్నారు. అందుకే, బుల్లెట్ బండి అంటే ఠక్కున గుర్తొచ్చే రాయల్ ఎన్‌ఫీల్డ్ ఇప్పుడు ఈ లోకల్ ఆర్టిస్టులకు దన్నుగా నిలుస్తోంది. అర్బన్ రైడర్ల కోసం ప్రత్యేకంగా మలిచిన 'హంటర్ 350' బైక్ స్ఫూర్తితో 'హంటర్‌హుడ్' వేడుకలకు తెరతీసింది. దక్షిణాదిన ఈ తొలి ఫెస్టివల్‌ను తాజాగా చెన్నైలో నిర్వహించింది. బెంగళూరుకు చెందిన ప్రముఖ డీజే బెంకీ బేకు... క్రేజీ రీమిక్స్‌లతో ఈవెంట్‌ను ఆరంభించారు. స్ట్రీట్ ఆర్టిస్టులు వేసిన బైకింగ్ పెయింటింగ్‌లు అబ్బురపరిచాయి. మరోపక్క, స్కేట్‌బోర్డింగ్ మ్యూజిక్ కలగలిపి సాగిన ఈవెంట్ మరో హైలైట్. స్థానిక తీన్మార్ డప్పుల దరువుకు సింగర్లు పాడిన లోకల్ పాటలు వేరే లెవెల్. లోకల్ హిప్‌హాప్ సింగర్స్ ఇక్కీ బెర్రీ, అసల్ కోలార్, ఆరీవు తదితరుల తమిళం, ఇంగ్లీష్ ర్యాప్ సాంగ్స్‌తో ఇక్కడి ఐలాండ్ గ్రౌండ్ మొత్తం దద్దరిల్లింది. ఇక డ్యాన్సర్లు కూడా బీట్‌కు అనుగుణంగా క్రేజీ ప్రదర్శనతో ఆకట్టుకున్నారు. విభిన్న ఆర్టిస్టులు ఈవెంట్ ఆసాంతం స్ట్రీట్ కల్చర్ వైబ్‌తో ప్రేక్షకులను ఉర్రూతలూగించారు.

### ఏప్రిల్‌లో తొలిసారి...

ఈ ఏడాది ఏప్రిల్‌లో తొలిసారిగా రాయల్ ఎన్‌ఫీల్డ్ 'హంటర్‌హుడ్' ఫెస్టివల్‌ను ఒకేసారి ఢిల్లీ, ముంబై నగరాల్లో నిర్వహించింది. ఈ సందర్భంగా 'హంటర్ 350' 2025 ఎడిషన్‌ను రియో వైట్, టోక్యో బ్లాక్, లండన్ రెడ్ తదితర రంగుల వేరియంట్లలో ఆవిష్కరించింది. ఆధునిక రెట్రో లైఫ్‌స్టయిల్ కోరుకునే నవతరం యువతను ఆకట్టుకునేలా స్టయిల్, వినోదం, దూకుడును కలగలిపి హంటర్ 350 బైక్‌ను మలిచామని రాయల్డ్ ఎన్‌ఫీల్డ్ చెబుతోంది. మరోపక్క, హిప్‌హాప్, ర్యాప్, స్ట్రీట్ డ్యాన్స్, స్కేట్‌బోర్డింగ్‌లలో లోకల్ టాలెంట్‌ను ప్రోత్సహిస్తూ... స్ట్రీట్ కల్చర్‌కు దన్నుగా నిలవడమే 'హంటర్‌హుడ్' ఫెస్టివల్ ప్రధాన లక్ష్యంగా పేర్కొంది. క్రమంగా మరిన్ని నగరాల్లోనూ ఈ వేడుకలను నిర్వహించే ప్రణాళికల్లో కంపెనీ ఉంది.

### గ్రాఫైట్ గ్రే.. సూపర్బ్

హంటర్ 350లో కొత్తగా ప్రవేశపెట్టిన గ్రాఫైట్ గ్రే వేరియంట్‌ను చెన్నై హంటర్‌హుడ్ ఫెస్టివల్‌లో ఎన్‌ఫీల్డ్ ప్రత్యేకంగా ప్రదర్శించింది. ఇప్పటికే యూత్‌కు బాగా కనెక్ట్ అవుతున్న హంటర్ బైక్.. ఈ సరికొత్త షేడ్‌తో మరింత ఆకట్టుకుంటోంది. బైకింగ్ యాక్సెసరీలు, లైఫ్‌స్టయిల్ గేర్‌తో పాటు ట్రెండింగ్‌లో ఉన్న స్ట్రీట్ వేర్ ఉత్పత్తులను కూడా ఈ సందర్భంగా వివిధ బ్రాండ్‌లు తమ స్టాల్స్‌లో ప్రదర్శించాయి. కాగా, 350సీసీ లోపు బైక్‌లపై జీఎస్టీ రేటును ఇప్పుడున్న 28 శాతం నుంచి 18 శాతానికి తగ్గించిన నేపథ్యంలో (ఈ నెల 22 నుంచి అమలు) ఎన్‌ఫీల్డ్ హంటర్‌పై గరిష్టంగా రూ.22,000 తగ్గింపును ప్రకటించిన సంగతి తెలిసిందే.

# రిలయన్స్ ఇంటెలిజెన్స్ షురూ

## సొంత అనుబంధ సంస్థగా ఏర్పాటు
## రిలయన్స్ ఇండస్ట్రీస్ తాజాగా వెల్లడి




న్యూఢిల్లీ: రిలయన్స్ ఇంటెలిజెన్స్ పేరుతో ఆర్టీఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) సేవల కంపెనీకి తెరతీసినట్లు డైవర్సిఫైడ్ దిగ్గజం రిలయన్స్ ఇండస్ట్రీస్ తాజాగా వెల్లడించింది. పూర్తి అనుబంధ కంపెనీగా ఏర్పాటు చేసినట్లు పేర్కొంది. ఇందుకు కార్పొరేట్ వ్యవహారాల శాఖ నుంచి సర్టిఫికెట్‌ను పొందినట్లు తెలియజేసింది. గత నెలలో నిర్వహించిన వార్షిక సాధారణ సమావేశం (ఏజీఎం) లో కొత్తగా ఏఐ కంపెనీని ఏర్పాటు చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముకేశ్ అంబానీ వాటాదారులకు వెల్లడించిన సంగతి తెలిసిందే. తద్వారా భారీస్థాయి ఏఐ మౌలిక సదుపాయాలకు తెరతీయనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా గ్లోబల్ టెక్ దిగ్గజాలు మెటా, గూగుల్‌తో కొత్త భాగస్వామ్యాలను సైతం ప్రకటించారు.గిగావాట్ సామర్థ్యంతో రిలయన్స్ ఇంటెలిజెన్స్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ఆర్ఐఎల్ ఇప్పటికే వెల్లడించింది. గ్రీన్ ఎనర్జీ మద్దతుతో ఏఐ-రెడీడేటాసెంటర్లతో నెలకొల్పుతున్నట్లు తెలియ జేసింది. దశాబ్దంక్రితం రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు డిజిటల్ సర్వీసులు గ్రోత్ ఇంజిన్‌గా నిలవగా.. ఇకపై ఏఐతో మరింత పురోభివృద్ధిని అందుకో నున్నట్లు ఏజీఎంలో ముకేశ్ పేర్కొన్నారు.

## గ్యాడ్జెట్స్?:

## ఫుట్ మసాజర్.. దీంతో కండరాలు.. మెడ నొప్పులు ఇట్టే తగ్గుతాయి..




రెగ్యులర్?గా వాకింగ్? చేసేవాళ్లకు అప్పుడప్పుడు పాదాల్లో నొప్పి వస్తుంటుంది. అలాంటప్పుడు దీనిపై కాసేపు నిలబడితే చాలు.. నిమిషాల్లో ఉపశమనం కలుగుతుంది. మిక్సెన్? అనే కంపెనీ ఈ ఆటోమెటిక్? ఎలక్ట్రిక్ ఫుట్ మసాజర్?ని మార్కెట్?లోకి తీసుకొచ్చింది. ఇది వైబ్రేట్అవుతూ పాదాలకు వేడిని ఇస్తుంది. దానివల్ల నొప్పి తగ్గడంతోపాటు రక్త ప్రసరణ కూడా పెరుగుతుంది. వైబ్రేషన్? లెవల్?ని అడ్జస్ట్ చేసుకోవచ్చు. పాదాలు చిన్నగా ఉన్నా, పెద్దగా ఉన్నా సౌకర్యవంతంగానే ఉంటుంది. ఈ మసాజర్?లో ఈఎంఎస్? టెక్నాలజీ వాడారు. అది కండరాల నొప్పి తగ్గించడంలో సాయపడుతుంది. ఇది పోర్టబుల్? సైజులో ఉండడమే కాకుండా ఫోల్డబుల్? డిజైన్?తో వస్తుంది. మడతపెట్టుకుని ఎక్కడికైనా తీసుకెళ్లొచ్చు. ధర : రూ. 1,999

### మెడ నొప్పికి..

ఈ మధ్య కాలంలో డెస్క్ జాబ్? చేసే చాలామంది నడుము, వెన్ను నొప్పితో బాధపడుతున్నారు. గంటల తరబడి ఆఫీసుల్లో కూర్చోవడం వల్ల మెడ నొప్పి కూడా కామన్? అయిపోయింది. అలాంటి వాళ్లు ఈ మసాజర్?ని వాడితే నొప్పి నుంచి కాస్త ఉపశమనం పొందొచ్చు. ఫ్లిక్సీఫై అనే కంపెనీ ఈ మసాజర్?ని తీసుకొచ్చింది. దీంతో నడుము, భుజాలు, మెడ భాగంలో మసాజ్? చేసుకోవచ్చు. దీనికి ఆరు మసాజ్ హెడ్స్? ఉంటాయి.

మసాజ్? చేసుకునే పార్ట్‌ని బట్టి మోడ్స్? మార్చుకోవాలి. మెడ నొప్పిని తగ్గించేందుకు ప్రత్యేకంగా రూపొందించిన ప్రొఫెషనల్ మసాజర్ ఇది. ఇందులో హీట్ ఫంక్షన్ కూడా ఉంది. రెండు హీట్ కంప్రెస్ సెట్టింగ్స్? ఉన్నాయి. దీన్ని ఆన్? చేసిన 10 నిమిషాల్లో మసాజ్? పూర్తి చేసి ఆటోమెటిక్?గా ఆఫ్? అవుతుంది. ఇది రీచార్జబుల్ లిథియం-అయాన్ బ్యాటరీతో పనిచేస్తుంది. కాబట్టి ఉపయోగించిన ప్రతిసారి కరెంట్‌కి ప్లగ్ చేయాల్సిన అవసరం లేదు. ఒకే చార్జ్‌పై 70-80 నిమిషాల వరకు మసాజ్ చేస్తుంది. ధర : రూ. 1,499



## చిట్టి పొట్టి స్వీట్స్.. పిల్లలైనా.. పెద్దలైనా సరదాగా హ్యాపీగా తినేవి ఇవే..

సమ్మర్? హాలిడేస్? కొనసాగు తున్నాయి. అమ్మా.. ఏదన్నా తింటానికి పెట్టు.. అంటూ పిల్లలు మారాం చేస్తుంటారు. కొందరైతే బయట పదార్థాలు తీసుకొచ్చి పెడతారు. అవి ఆరోగ్యానికి అంత మంచిది కాదని తెలిసినా .. పిల్లల గోల భరించలేక బయట దొరికే చిరుతిండ్లు తప్పడం లేదు. అలా కాకుండా ఇంట్లోనే వెరైటీగా చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను తయారు చేసుకోవచ్చు. ఇప్పుడు ఎలా తయారు చేయాలో తెలుసుకుందాం .. . ఎంత వద్దన్నా... చాక్లెట్లు, లాలీపాప్, క్యాండీలను పిల్లలు తినకమానరు. మరి అలాంటప్పుడు, బయట మార్కెట్లో దొరికే వాటికన్నా, ఇంట్లో తయారు చేసినవి మేలు కదా. అలా ఇంట్లోనే తయారు చేస్తే పిల్లలకే కాదు... తల్లులకు కూడా థ్రిల్? గా ఉంటుంది. చేయాలని ఉన్నా... ఎలా చేయాలో తెలియకే చాలామంది ఆగిపోతారు. అలాంటివాళ్ల కోసమే ఈ రెసిపీలు. మరింకెందుకు ఆలస్యం... వెంటనే ట్రై చేయండి.



### చాకొలెట్? తయారీకి కావాల్సినవి

కొకొవా పొడి : రెండు కప్పులు
మైదా పిండి : పావుటీ స్పూన్
బట్టర్ (వెన్న) : ముప్పావు కప్పు
నీళ్లు : ఒక కప్పు
పాలు : ముప్పావు కప్పు
చక్కెర పొడి: పావు కప్పు

తయారీ విధానం: కొకొవా పొడిని బట్టర్ తో కలిపి మిక్సీలో గ్రైండ్ చేయాలి స్టవ్ వెలిగించి పెద్ద గిన్నెలో నీళ్లు వేడి చేయాలి. అందులో మరో చిన్నగిన్నె పెట్టి కొకోవా మిశ్రమాన్ని వేయాలి. రెండు, మూడు నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. అందులో గోరువెచ్చని పాలు, చక్కెర పొడి, పిండి వేసి ఉండలు లేకుండా కలపాలి. మిశ్రమం మృదువుగా అయ్యాక చాకొలెట్ మౌల్ట్స్? లేదా ఫ్రిజ్ ఐస్? ట్రేలో వేయాలి. రెండు గంటల తర్వాత చాకొలెట్లను బయటికి తీసి, పిల్లలకు ఇవ్వండి సంతోషంగా తింటారు.

### గమ్మీ క్యాండీ తయారీకి కావాల్సినవి

జిలటిన్? షీట్స్? (మార్కెట్లో దొరుకుతాయి): ఆరు
నీళ్లు : అర కప్పు
చక్కెర : అర కప్పు
తా జా నిమ్మరసం : ఒక టేబుల్ స్పూన్
పండ్ల రసం (ఇష్టాన్ని బట్టి పండును ఎంచుకోవచ్చు): అరకప్పు

తయారీ విధానం: జెలటిన్ షీట్లను ఐదు నిమిషాల పాటు చల్లటి నీళ్లలో నానబెట్టాలి మరోవైపు స్టవ్ వెలిగించి పాన్ పెట్టాలి. అందులో మీకు నచ్చిన పండ్ల రసం... నీళ్లు, నిమ్మరసం వేసి కలపాలి. చక్కెర కూడా వేసి మరిగించాలి. మంటను తగ్గించి, చల్లటి నీళ్లల్లోంచి.. జిలటిన్ షీట్లను తీసి అందులో వేయాలి. రెండు నిమిషాల తర్వాత స్టవ్ మీద నుంచి దింపేయాలి. మిశ్రమాన్ని ఏదైనా గిన్నెలోకి తీసుకుని ఐదారు గంటల పాటు ఫ్రిజ్ లో పెట్టాలి. ఆ పెద్దసైజు క్యాండీని నచ్చిన ఆకారం, సైజులో కట్? చేసుకోవాలి. కావాలనుకుంటే వాటిపై పల్చగా నూనె రాసి చక్కెర పొడి దొర్లించవచ్చు.



### టూటీ ఫ్రూటీ తయారీకి కావాల్సినవి

పచ్చి బొప్పాయి: అర కిలో
నీళ్లు :ఏడు కప్పులు
చక్కెర: రెండు కప్పులు
వెనిల్లా ఎసెన్స్ : ఒక టీ స్పూన్
ఫుడ్ కలర్ (ఎరుపు, ఆరు పచ్చ, పసుపు రంగు): ఒక్కోటి నాలుగు చుక్కలు

తయారీ తయారీ విధానం: పచ్చి బొప్పాయి తొక్క తీసి ముక్కలుగా తరుగాలి. తరిగిన ముక్కల్ని నాలుగు కప్పుల నీళ్లలో అయిదు నిమిషాల పాటు ఉడికించాలి. బొప్పాయి ముక్కలు మెత్తగా కాకుండా కొద్దిగా ఉడికితే చాలు ... స్టవ్ వెలిగించి పాన్? పెట్టి మిగిలిన మూడు కప్పుల నీళ్లు పోయాలి. అందులో చక్కెర వేసి కలపాలి. లేత పాకం అయ్యేవరకు... అంటే దాదాపు పదిహేను నిమిషాల వరకు కలుపుతూనే ఉండాలి. తర్వాత దాంట్లో వెనిల్లా ఎసెన్స్, సగం ఉడికిన బొప్పాయి ముక్కలు వేయాలి. కొద్ది సేప య్యాక ముక్కలను మూడు విడివిడి గిన్నెలో తీసుకొని, ఒక్కోదాంట్లో ఒక్కో ఫుడ్ కలర్ వేయాలి. వాటిని పన్నెండు గంటలు అరబెట్టాలి. పిల్లలు, పెద్దలు.. ఎంతగానో ఇష్టపడే టూటీ ఫ్రేట్? రెడీ...

### లాలీపాప్? తయారీకి కావాల్సినవి

చక్కెర :ఒక కప్పు
కార్న్ సిరప్? (మార్కెట్లో దొరుకుతుంది) -:అర కప్పు,
నీళ్లు :పావు కప్పు
వెనిల్లా వెసిన్స్ : ఒకటీ స్పూన్
ఫుడ్ కలర్ (నచ్చినది) : తగినంత
పుల్లలు: సరిపడ

తయారీ విధానం: ఒక గిన్నెలో చక్కెర, కార్న్ సిరప్? నీళ్లు పోసి కలపాలి. స్టవ్ వెలిగించి ఆ గిన్నెను సన్నని మంటపై పెట్టాలి. మిశ్రమం చిక్కగయ్యే వరకు కలుపుతూనే ఉండాలి. అది మరుగుతున్నప్పుడు వెనిల్లా ఎసెన్స్, ఫుడ్ కలర్ వేసి బాగా కలిపి దింపేయాలి. ఆ మిశ్రమాన్ని లాలీపాప్ మౌల్ట్స్?, లేదా కాటన్ క్లాత్ మీద వేసి, పుల్లను మధ్యలో పెట్టి కొద్దిసేపు ఫ్రిజ్? లో పెట్టాలి. నోరూరించే రంగురంగుల లాలీపాప్ ను ఎవరైనా ఇష్టపడతారు.

## గెలాక్సీ ఎస్-25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించిన సామ్‌సంగ్



భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్, ఈరోజు తమ విభాగాన్ని -నిర్వచించే గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, సన్నని గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్‌ఫోన్ కోసం ప్రీ-ఆర్డర్‌లను ప్రారంభించింది. శైలి మరియు బలాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించబడిన గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్, స్థిరమైన టైటానియం బాడీలో ప్రీమియం, ప్రో-లెవల్ పనితీరు యొక్క కొత్త సమతుల్యతను తాకుతుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ఎస్ సిరీస్ వారసత్వాన్ని అందిస్తుంది, ఐకానిక్ గెలాక్సీ ఏఐ -ఆధారిత కెమెరాను ఏకీకృతం చేస్తుంది, సౌకర్యవంతంగా పోర్టబుల్ పరికరంలో సృజనాత్మకత యొక్క కొత్త రంగాన్ని ఆవిష్కరిస్తుంది.

అసాధారణమైన రీతిలో సొగసైన మరియు బలమైన డిజైన్

సన్నని 5.8ఎంఎం చాసిస్‌తో, స్మార్ట్‌ఫోన్ డిజైన్‌లోని దాదాపు ప్రతి అంశాన్ని పునరావిష్కరించే ఇంజనీరింగ్ యొక్క అద్భుతమైన ప్రదర్శన , గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ . దీని మెరుగైన ఫ్రేమ్ బ్రిడ్జెస్ కేవలం 163 గ్రాముల వద్ద రూపుదిద్దుకోవటంతో పాటుగా పనిచేస్తాయి, గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఏకీకృత డిజైన్‌కు అనుగుణంగా ఉంటూనే సన్నటి స్మార్ట్‌ఫోన్‌లను తదుపరి స్థాయికి తీసుకువెళతాయి. దాని స్ట్రీమ్‌లైన్డ్ సిల్హౌట్, అసాధారణమైన స్థిరత్వం వస్తుంది. మెరుగ్గా వంగిన అంచులు మరియు దృఢమైన టైటానియం ఫ్రేమ్ రోజువారీ ఉపయోగం కోసం శాశ్వత రక్షణను అందిస్తాయి. ఇంజనీరింగ్ స్థిరత్వంను అందించే కొత్త గ్లాస్ సిరామిక్ ఆఫరింగ్ అయిన తాజా కార్నింగ్_ గొరిల్లా_ గ్లాస్ సిరామిక్ 2, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో ముందు డిస్‌ప్లే కోసం ఉపయోగించబడుతుంది.

### పాకెట్ చేయగల 200ఎంపి కెమెరాతో శక్తివంతమైన సృజనాత్మకత

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క సన్నటి మరియు తేలికపాటి డిజైన్ వినియోగదారులు ఎప్పుడైనా, ఎక్కడైనా చిరస్మరణీయ క్షణాలను ఒడిసిపట్టటానికి మరియు తమ సృజనాత్మకతను వ్యక్తీకరించడానికి సహాయపడుతుంది. 200ఎంపి వైడ్ లెన్స్ గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క ఐకానిక్ కెమెరా అనుభవాన్ని మెరుగు పరుస్తుంది, నైటోగ్రఫీని కొత్త స్థాయికి తీసుకువెళుతుంది. దాని అల్ట్రా-హై రిజల్యూషన్ దీనికి తోడ్పడుతుంది, వినియోగదారులు పెద్ద పిక్సెల్ పరిమాణంతో స్పష్టమైన షాట్‌లను తీయగలుగుతూనే చక్కటి ఫోటోలను పొందుతారు. తక్కువ-కాంతి వాతావరణంలో 40% కంటే ఎక్కువ మెరుగైన ప్రకాశంతో చిత్రాలను ఇది సంగ్రహిస్తుంది. 12ఎంపి అల్ట్రా-వైడ్ సెన్సార్ ఆటోఫోకస్‌ను కలిగి ఉంది, ఇది మరింత సృజనాత్మక సౌలభ్యం కోసం స్ఫుటమైన, వివరణాత్మక మాక్రో ఫోటోగ్రఫీకి శక్తినిస్తుంది. దుస్తులు లేదా మొక్కల కోసం పదునైన



వివరాలను నిర్ధారించడం మరియు పోర్ట్రెయిట్‌లలో సహజమైన, నిజమైన స్కిన్ టోన్ వంటి ప్రో-గ్రేడ్ మెరుగుదలలతో గెలాక్సీ ఎస్ 25 కోసం మెరుగుపరచబడిన అదే ప్రోవిజువల్ ఇంజిన్ నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రయోజనం పొందుతుంది. ఆడియో ఎరేజర్ మరియు డ్రాయింగ్ అసిస్ట్ వంటి అభిమానుల-ఇష్టమైన వాటితో సహా గెలాక్సీ ఏఐ -ఆధారిత ఎడిటింగ్ ఫీచర్‌లు అన్నీ గెలాక్సీ ఎస్ 25 సిరీస్ నుండి తీసుకురాబడ్డాయి.

### అల్ట్రా-స్లిమ్ స్మార్ట్ ఫోన్ లో గరిష్ట పనితీరు నైపుణ్యంగా అందుబాటులోకి తీసుకురావటం జరిగింది

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ అనేది గెలాక్సీ కోసం స్నాప్ డ్రాగన్ 8 ఎలైట్ మొబైల్ ప్లాట్‌ఫామ్‌తో ప్రారంభించి ప్రీమియం పనితీరును అందించడానికి నిర్మించబడింది. క్వాల్ కామ్ టెక్నాలజీస్ , ఇంక్. ద్వారా అనుకూలీ కరించబడిన, చిప్‌సెట్ గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ యొక్క ఆన్-డివైస్ ఏఐ ప్రాసెసింగ్ సామర్థ్యాలకు శక్తినిస్తుంది మరియు రోజంతా విశ్వసనీయంగా వేగవంతమైన పనితీరును అందిస్తుంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ నిరంతర ఉపయోగంలో కూడా చల్లగా ఉంటుంది, ఎందుకంటే ఇది ఇప్పుడు రి కాన్ఫిగర్ చేయబడిన వాపర్ ఛాంబర్ కలిగి ఉంటుంది, అయితే స్థిరమైన రీతిలో వేడి వెదజల్లడానికి వెడల్పుగా ఉంటుంది. గెలాక్సీ ఎస్ సిరీస్ యొక్క పనితీరు ప్రమాణాలకు అనుగుణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రోస్కేలర్‌తో అధునాతనమైన మరియు సమర్థవంతమైన ఏఐ ఇమేజ్ ప్రాసెసింగ్‌ను కలిగి ఉంది, ఇది డిస్ప్లే ఇమేజ్ స్కేలింగ్ నాణ్యతలో 40% మెరుగుదలను అందిస్తుంది, అదే సమయంలో సామ్‌సంగ్ యొక్క అనుకూలీకరించిన మొబైల్ డిజిటల్ నేచురల్ ఇమేజ్ ఇంజిన్ ను కలుపుతుంది.

### గెలాక్సీ ఏఐతో విశ్వసనీయ సహచరుడు

దాదాపు ప్రతి టచ్‌పాయింట్‌లో గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మా అత్యంత సహజమైన మరియు సందర్భోచిత మొబైల్ ఏఐ అనుభవాలను అందిస్తుంది. వినియోగదారులు తమ వ్యక్తిగత డేటా ఎల్లప్పుడూ సురక్షితంగా ఉంటుందని మనశ్శాంతితో వ్యక్తిగతీకరించిన, మల్టీమోడల్ ఏఐ సామర్థ్యాలను పొందుతారు.

విస్తృత గెలాక్సీ ఎస్25 సిరీస్‌ను ప్రతిబింబిస్తూ, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ బహుళ యాప్‌లలో సజావుగా పనిచేసే ఏఐ ఏజెంట్‌లను ఏకీకృతం చేస్తుంది, పనులను మరింత సులభంగా పూర్తి చేయడానికి నిజమైన ఏఐ సహచరుడిగా సహాయపడుతుంది. గెలాక్సీ ఏఐ రోజువారీ దినచర్యలతో అను సంధానించడంలో కూడా మెరుగ్గా ఉంటుంది.

నౌ బ్రీఫ్ మరియు నౌ బార్ లో ఎక్కువ సౌలభ్యం కోసం , రోజువారీ ప్రయాణం, భోజనం మరియు మరిన్నింటి సమయంలో సహాయకరమైన రిమైండర్‌ల కోసం మూడవ పక్ష యాప్ ఇంటిగ్రేషన్‌లు ఉన్నాయి. గూగుల్‌తో గెలాక్సీ యొక్క లోతైన అనుసంధానం కారణంగా, గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ జెమిని యొక్క తాజా పురోగతులను మరింత మంది వినియోగదారులకు తీసుకువస్తుంది. ఉదాహరణకు, జెమిని లైవ్ యొక్క కొత్త కెమెరా , స్క్రీన్ షేరింగ్ సామర్థ్యాలతో, వినియోగదారులు తమ స్క్రీన్‌పై లేదా తమ చుట్టూ ఉన్న ప్రపంచంలో చూసే వాటిని జెమిని లైవ్‌కు చూపించవచ్చు, అదే సమయంలో లైవ్ సంభాషణలో దానితో సంభాషించవచ్చు.

గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ లో గెలాక్సీ ఏఐ ద్వారా అందించబడే అనుభవాలు కేవలం అనుకూలమైనవి మాత్రమే కాదు, అవి గోప్యతతో రూపొందించబడ్డాయి.

పరికరంలోని ఏఐ ప్రాసెసింగ్ సామ్‌సంగ్ నాక్స్ ద్వారా డేటాను సురక్షితంగా ఉంచుతుందని నిర్ధారిస్తుంది, హైపర్-వ్యక్తిగతీకరించిన మొబైల్ అనుభవాలు గోప్యతను ఎప్పుడూ త్యాగం చేయవని నిర్ధారించుకోవడానికి సామ్‌సంగ్ యొక్క అచంచలమైన నిబద్ధతను కొనసాగిస్తుంది.


### ధర, లభ్యత మరియు ప్రీ-ఆర్డర్ ఆఫర్లు

అన్ని ప్రముఖ ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రిటైల్ స్టోర్‌లలో నేటి నుండి గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ప్రీ-ఆర్డర్‌ల కోసం సిద్ధంగా ఉంది. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ ను ప్రీ-ఆర్డర్ చేసే కస్టమర్‌లు రూ. 12,000 విలువైన ఉచిత స్టోరేజ్ అప్‌గ్రేడ్‌ను అందుకుంటారు. కస్టమర్‌లు పరికరంపై 9 నెలల వరకు నో-కాస్ట్ ఈఎంఐ ని కూడా పొందవచ్చు. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ రెండు ఆకర్షణీయమైన రంగులలో అందుబాటులో ఉంటుంది - టైటానియం సిల్వర్ మరియు టైటానియం జెట్‌బ్లాక్. గెలాక్సీ ఎస్ 25 ఎడ్జ్ మరియు గెలాక్సీ ఎస్25 సిరీస్ గురించి మరింత సమాచారం కోసం ,దయచేసి Sam sung.comని సంద ర్శించండి.

## ఈ పండు మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.. ఎందుకంటే?



: శరీరానికి అదనపు శక్తి ఇచ్చేందుకు రోజు తినే ఆహారం కాకుండా ఇతర ఆహార పదార్థాలు కూడా తీసుకోవాల్సి ఉంటుంది. వీటిలో పండ్లు అయితే శరీరానికి ఆరోగ్యాన్ని కలిగిస్తాయి. సాధారణంగా పండ్లు తినడానికి చాలామంది ఇష్టపడరు. కానీ పండ్లలో కార్బోహైడ్రేట్లూ.. విటమిన్లు.. ఖనిజాలు అధికంగా ఉంటాయి. ఇవి తినడం వల్ల తక్షణమే శక్తి వస్తుంది. అయితే అన్ని రకాల పనులలో కాకుండా కొన్ని రకాల్లో అధికమైన పోషకాలు ఉంటాయి. వాటిలో డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. డ్రాగన్ ఫ్రూట్ చూడడానికి బాగో లేకపోయినా.. ఇందులో పోషకాలు మెండు అని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. ఇంతకీ డ్రాగన్ ఫ్రూట్లో ఎలాంటి పోషకాలు ఉన్నాయో చూద్దాం.. ఇటీవల మార్కెట్లో



డ్రాగన్ ఫ్రూట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఏదైనా అనారోగ్యానికి గురైతే డ్రాగన్ ఫ్రూట్ తినాలని వైద్యుల సైతం సూచిస్తున్నారు. డ్రాగన్ ఫ్రూట్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. అందువల్ల అనారోగ్యానికి గురైనప్పుడు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల తక్షణ ఎనర్జీ వస్తుంది.

అంతేకాకుండా ఇందులో కెరోటిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది డెంగ్యూ, వైరల్ ఫీవర్ వంటి వ్యాధుల నుంచి శుభవార్తలు ఉపశమనం చేసేలా సహాయపడుతుంది. డ్రాగన్ ఫ్రూట్స్ తినడం వల్ల షుగర్ లెవెల్స్ ను కంట్రోల్ లో వస్తాయి. దీనిని రెగ్యులర్గా తీసుకోవడం వ్ల గుండె కూడా మెరుగ్గా పనిచేస్తుంది. ఏదైనా అనారోగ్యానికి గురైనప్పుడు మాత్రమే కాకుండా సాధారణ సమయంలో డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల నిత్యం ఆరోగ్యంగా ఉండగలుగుతారు. ఇందులో ప్రోబయోటిక్స్ ఉండడం వల్ల జీర్ణ క్రియను పెంపొందిస్తుంది. అలాగే మలబద్ధకం సమస్య ఉన్నవారు డ్రాగన్ ఫ్రూట్ తినడం వల్ల ఉపశమనం పొందవచ్చు. అంతేకాకుండా ఫ్రీ రాడికల్స్ ను పెరగనియ్యకుండా చేసి క్యాన్సర్ రాకుండా కాపాడుతుంది. ఇందులో ఫైబర్ అధికంగా ఉంటుంది. దీంతో శరీరానికి ఎలాంటి అదనపు



కొవ్వు చేరకుండా ఆరోగ్యంగా ఉండగలు గుతారు. డ్రాగన్ ఫ్రూట్స్ లో మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు ఉంటాయి. ఇవి పిల్లలతో పాటు మహిళలు ఎక్కువగా తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. రక్తహీనతతో బాధపడేవారు డ్రాగన్ ఫ్రూట్ ను రెగ్యులర్ గా తీసుకోవాలి. ఎముకలు బలంగా ఉండాలంటే డ్రాగన్ ఫ్రూట్ ను క్రమం తప్పకుండా తీసుకోవాలి. ప్రస్తుత కాలంలో కాలంతో సమయం లేకుండా అన్ని సమయాల్లో డ్రాగన్ ఫ్రూట్ అందుబాటులో ఉంటుంది. అయితే వీటిని కొనుగోలు చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి. నాణ్యమైన డ్రాగన్ ఫ్రూట్ మాత్రమే తీసుకోవాలి. కల్తీగా మారిన డ్రాగన్ ఫ్రూట్ తీసుకోవడం వల్ల అనేక సమస్యలు వస్తాయి. అంతేకాకుండా వీటిని కొనుగోలు చేసే సమయంలో పాడైపోయినవి ఉన్నాయా లేవా అనేది చూడాలి. కడుపు సంబంధించి ఎటువంటి సమస్యలు ఉన్న డ్రాగన్ ఫ్రూట్ తో పరిష్కారం చేసుకోవచ్చు. అందువల్ల ఇది మార్కెట్లో కనిపిస్తే వెంటనే కొనుగోలు చేయండి.



## రెండు పెగ్గులూ మంచిది కాదు.. క్యాన్సర్ వచ్చే అవకాశం..



: మద్యపానం హానికరం అని ఎన్నో రకాలుగా బోర్డులు కనిపించిన చాలామంది మద్యం తాగడం మారడం లేదు. ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు.. రిలాక్స్ కావడానికి మద్యం తాగుతున్నామని చాలామంది చెబుతున్నప్పటికీ ఇది తాత్కాలికంగానే ఉపశమనం ఇస్తుందని.. దీర్ఘకాలికంగా అనేక వ్యాధులకు దారితీస్తుందని ఇప్పటికే ఎంతోమంది వైద్యులు హెచ్చరిస్తున్నారు. అయితే కొంతమంది గుండె సమస్యలు లేకుండా ఉండడానికి రోజుకు రెండు పెగ్గులు వేయడం నష్టం కాదని చెప్పినా.. మరి కొందరు మాత్రం రెండు పెగ్గులు కూడా ఇబ్బందికరమే అని.. మద్యం మొత్తం మానివేయడమే చాలా బెటర్ అని చెబుతున్నారు. అయితే తాజాగా నిర్వహించిన ఓ సర్వే ప్రకారం మద్యం తాగడం వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఆ వివరాలు లోకి వెళ్తే.. 2025 జనవరి లో అమెరికన్ సర్జన్ జనరల్ ప్రకారం.. లక్ష వరకు గుర్తించిన క్యాన్సర్ కేసుల్లో 20000 కేసులు మద్యం ద్వారా వచ్చిన వే అని గుర్తించారు. అలాగే అంతకుముందు 2023 సంవత్సరంలో ప్రచురించిన కొన్ని అధ్యయనాల ప్రకారం 70 శాతం మంది ఆల్కహాల్ బారినపడి ఆ తరువాత క్యాన్సర్ ముప్పునకు గురైనట్లు తేలింది. తాజాగా నిర్వహించిన ఓ సర్వేలో ప్రతి ఏడాది 7.5 లక్షల మంది మద్యం తాగిన వారు క్యాన్సర్కు గురైనట్లు తేలింది. ఇందులో భారత్లో 62,000, చైనాలో 2.8 లక్షల మంది క్యాన్సర్ బారిన పడుతున్నట్లు తేలింది. మద్యం తాగడం వల్ల ఎక్కువగా రొమ్ము క్యాన్సర్, పేగు క్యాన్సర్, అన్నవాహిక సమస్యలు, కాలేయ సమస్యలు, నోటి క్యాన్సర్ వంటివి గుర్తించినట్లు కొందరు పరిశోధకులు తేల్చారు. అందువల్ల మధ్యలో ఎంతో కొంత అని అనకుండా మొత్తంగా మానివేయడమే మంచిది అని వైద్యులు చెబుతున్నారు. ప్రస్తుత కాలంలో మధ్యలో అనేక రకాల పదార్థాలు కలుస్తున్నాయని.. ఇవి ఒక్కోసారి విషయంగా మారే ప్రమాదం ఉందని చెబుతున్నారు. అంతేకాకుండా కల్తీ మద్యం సేవించడం వల్ల ప్రాణాలకే ప్రమాదం ఉందని తెలుపుతున్నారు. మొన్నటి వరకు బ్రాండెడ్ మద్యం మంచిదనే భావన ఉండేది. కానీ ఇప్పుడు మద్యం ఏదైనా శరీరానికి హానికారమే అని తెలుపుతున్నారు. చాలామంది మానసికంగా ప్రశాంతతకు అలాగే ఒత్తిడి నుంచి దూరం కావడానికి మద్యం సేవిస్తూ ఉంటారు. అయితే మద్యానికి బదులు ప్రత్యామ్నాయంగా ఇతర అలవాట్లు చేసుకోవాలని.. అవి ఆరోగ్యకరమైనవి ఉండాలని చెబుతున్నారు. మద్యం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందువల్ల దీనికి దూరంగా ఉండటమే మంచిది అని చెబుతున్నారు. అయితే కొన్ని దేశాల్లో మహిళలు కూడా ఎక్కువగా మద్యం సేవిస్తున్నట్లు గుర్తించారు. ఇలా ఎక్కువగా మహిళలు మద్యం తాగిన వారిలో అధికంగా క్యాన్సర్ బారిన పడిన విషయాలు బయటకు వస్తున్నాయి. అంతేకాకుండా కొందరు సరదాగా వీకెండ్ లో తీసుకోవాలని అనుకున్న అది ముప్పుగానే పరిగణించాలని చెబుతున్నారు. అయితే ఇప్పటికే మద్యం అలవాటు ఉన్నవారు మానుకోవాలంటే మెల్లిగా దూరం కావాలని.. ఒకేసారి మద్యం మానివేయడం కూడా మంచిది కాదని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

# చంద్రుని పుట్టుక కోసం..




భూగోళం పుట్టుక కోసం రాలిన సురగోళాలెన్నో అంటూ అత్యంత కవితాత్మకంగా పలవరించాడు దాశరథి. చంద్రుని పుట్టుక కోసం నిజంగానే ఓ భారీ సురగోళం రాలి కనుమరుగైందట! అవున్నిజమే. భూమికి ఏకైక ఉపగ్రహమైన చందమామ ఆవిర్భావానికి సంబంధించిన అత్యంత ఆసక్తికరమైన అంశాన్ని తాజా అధ్యయనం ఒకటి వెలుగులోకి తెచ్చింది. చాలాకాలం క్రితం, అంటే ఏకంగా 450 కోట్ల ఏళ్ల నాడు మన సౌరకుటుంబంలో అటూఇటుగా అంగారకుని సైజుతో కూడిన థెయా అనే భారీ గ్రహం కూడా ఉండేదట. ఆ లెక్కన పరిమాణంలో దాన్ని భూమికి అక్క వంటిదన్నమాట! అది కాస్తా (తొలి)నాటి భూమితో ఢీకొట్టి ముక్కలు చెక్కలైందట. వాటిలో చిన్నాచితకా ముక్కలన్నీ నామరూపాల్లేకుండా పోగా, మిగిలిపోయిన అతి పెద్ద భాగమే మన చందమామగా రూపుదిద్దుకుంది! అంటే చంద్రునికి జన్మనిచ్చే క్రమంలో దాని తల్లి ఏకంగా ప్రాణత్యాగమే చేసిందన్నమాట. అంతేకాదు, థెయా ఢీకొన్న ఫలితంగా భూ అక్షం కూడా భారీ మార్పుచేర్పులకు లోనై ఇప్పుడున్న క్రమంలోకి మారింది. దాంతో జీవకోటి ప్రాదుర్భావానికి, అందుకు అనువైన వాతావరణం అమరేందుకు భూమి మరింత వీలుగా మారిందట. అలా థెయా తాను కనుమరుగైపోతూ కూడా ఇటు భూమికి ఎనలేని సాయం చేయడమే గాక, అటు చంద్రునికి ఏకంగా ఉనికినే ఏర్పరచింది.

## గుట్టు విప్పిన ఐసోటోపులు

థెయా ఉనికిని ఖగోళ శాస్త్రవేత్తలు చాలాకాలం క్రితమే దాదాపుగా నిర్ధారించారు. అయితే అది ఎంత పరిమాణంలో ఉండేది, దాని మూలాలేమిటి, కూర్పు ఎలాంటిది వంటి ప్రశ్నలకు ఇంకా జవాబులు లభించాల్సే



ఉంది. వీటికి సమాధానాలు కనిపెట్టేందుకు జర్మనీలోని మాక్స్ ప్లాంట్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ సోలార్ రీసెర్చ్, యూనివర్సిటీ ఆఫ్ షికాగో ఒక భారీ ప్రయోగానికి తెరతీశారు. అందులో భాగంగా ఇనుము, రాళ్లు తదితరాలతో పాటు అపోలో అంతరిక్ష యాత్రలో భాగంగా చంద్రుని పై నుంచి, పలు సమీప ఉల్కల నుంచి వ్యోమగాములు తెచ్చిన ఆరు నమూనాల ఐసోటోపులను పరీక్షించారు. ముఖ్యంగా భూమి, చంద్రుడు, ఉల్కల తాలూకు ఐసోటోపుల పరస్పర నిష్పత్తిని రివర్స్ ఇంజనీరింగ్‌గా పేర్కొనే ప్రక్రియ ద్వారా పోల్చి చూశారు.

## చందమామ ఎలా పుట్టాడంటే..?

# శని వలయాలు 'కనిపించుట' లేదు!




థెయా మన సౌరకుటుంబ లోపలి భాగంలోనే ఏర్పడిందని, అందులోనూ భూమి కంటే సూర్యునికి దగ్గరగా ఉండేదని తేల్చారు. అంతేగాక సౌరమండలంలో భూ గ్రహం ఉన్న అకర్బన మండల పరిధిలోనే థెయా కూడా ఉండేదని అధ్యయన సారథి తిమో హోప్ వివరించారు. "భూమి కంటే కూడా సూర్యునికి థెయా దగ్గరగా ఉండేది గనుక మరింత వేడిగా, వాయుమయంగా ఉండేదన్నది వాస్తవం. భూమితో పోలిస్తే చంద్రుడు చాలా పొడిగా ఉండేందుకు ఇది కూడా ముఖ్య కారణమే" అని ఆయన వివరించారు. బుధ, శుక్ర గ్రహాల నుంచి కూడా నమూనాలను సేకరించగలిగిన నాడు థెయాకు సంబంధించి మరిన్ని ఆసక్తికరమైన అంశాలు కచ్చితంగా వెలుగులోకి వస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ వివరాలను సైన్స్ జర్నల్ తాజా సంచికలో ప్రచురించారు.

శని. అందమైన వలయాలతో సౌరకుటుంబం మొత్తంలోనూ అత్యంత ప్రత్యేకంగా కన్పించే గ్రహం. అది కాస్తా తాజాగా భారీ మార్పుచేర్పులకు లోనవుతోంది. అంటే మరేమీ లేదు. శని గ్రహం చుట్టూ అందంగా చుట్టుకుని కన్పించే వలయాలు దాదాపుగా 'మటుమాయం'అయిపోతున్నాయి! ఆదివారం రాత్రి వినువీధిలోకి విహంగవీక్షణం చేసిన ఔత్సాహికులందరికీ ప్రపంచవ్యాప్తంగా ఈ పరిణామం కొట్టొచ్చినట్టుగా కన్పించి ఆశ్చర్యపరిచింది. అయితే అంతమాత్రాన శని గ్రహానికి నిజంగానే ఏదో 'శని'దాపురించిందని మనమెవరమూ ఆందోళన పడాల్సిన పనేమీ లేదట! ఎందుకంటే దాని వలయాలు నిజానికి ఎటూ మాయం కాలేదని ఖగోళ శాస్త్రవేత్తలు స్పష్టం చేశారు. "అది కేవలం మన దృక్ భ్రాంతి మాత్రమే. ఎందుకంటే ప్రస్తుతం శని భూమికి ఏటవాలు కోణంలో ఉంది. దాంతో దాని తాలూకు వలయాలు భూమి నుంచి కన్పించడం తాత్కాలికంగా దాదాపు అసాధ్యంగా మారింది. మరీ ముఖ్యంగా ఔత్సాహికులు ఉపయోగించే చిన్నాచితకా టెలిస్కోపుల సాయంతో వాటిని చూడటం కనాకష్టం"అని వారు వివరించారు.

## 'రింగ్'క్రాసింగ్!

ప్రస్తుతం భూమి నుంచి చూస్తే శని వలయాలు మాయమైనట్టు కన్పించేందుకు రింగ్ ప్లేన్ క్రాసింగ్‌గా పేర్కొనే అరుదైన దృగ్విషయమే కారణమట. ఈ సమయంలో భూమి సరిగ్గా శని గ్రహం తాలూకు వలయాల తలానికి సమాంతరంగా పయనిస్తుందని సైంటిస్టులు చెప్పుకొచ్చారు. దాంతో ఈ సమయంలో భూమి నుంచి చూస్తే ఆ వలయాలు పైనుంచో, కిందినుంచో కాకుండా సరిగ్గా ఒక పక్కనుంచి మాత్రమే కన్పిస్తాయి. దాంతో అవక్కడ లేవనే అనిపిస్తుంది.

అదీ సంగతి!



ఎంత రింగ్ క్రాసింగ్ ప్రభావమైనా సరే, అంత పెద్ద శని గ్రహాన్ని పాముల మాదిరిగా చుట్ట చుట్టుకుని ఉండే అందాల వలయాలు కన్పించకుండా పోవడం ఏమిటని అనిపించడం సహజమే. కాకపోతే అందుకు సహేతుకమైన కారణం కూడా లేకపోలేదని సైంటిస్టులు చెబుతున్నారు. "శని వలయాలు ఏకంగా 2.8 లక్షల కిలోమీటర్ల వ్యాసంతో కూడుకుని ఉంటాయి. కానీ అంతా చేస్తే వాటి మందం మాత్రం కేవలం కొన్ని పదుల మీటర్లే! పైగా ఈ దశలో వాటినుంచి భూమికేసి వెలువడే సూర్యరశ్మి కూడా అత్యంత స్వల్పం. వెరసి సుదూరంలో ఉన్న మన భూ గ్రహం నుంచి వాటిని సమాంతరంగా, అంటే ఒక పక్కగా చూసినప్పుడు దాదాపుగా కన్పించవు. దాంతో అవసలు లేవనే అన్పిస్తుంది"అని వివరించారు.

సమాన వంపు కోణం!

శని అక్షం కూడా భూ అక్షం మాదిరిగానే సరిగ్గా 26.7 డిగ్రీల కోణంలో వంపు తిరిగి ఉంటుంది. దీనికి తోడు సూర్యుని చుట్టూ పరిభ్రమించేందుకు శనికి ఏకంగా 29.4 ఏళ్లు పడుతుంది. దాంతో రెండు గ్రహాల పరిభ్రమణ క్రమంలో భూమి నుంచి మనం శని వలయాలను చూసే కోణం విపరీతంగా మారుతూ ఉంటుంది. ఆ క్రమంలో కొన్నేళ్ల పాటు అవి సాధారణ టెలిస్కోపుల నుంచి కూడా మనకు కొట్టొచ్చినట్టుగా కనువిందు చేస్తాయి. కాకపోతే ప్రతి 13 నుంచి 15 ఏళ్లకోసారి మాత్రం కొంతకాలం పాటు ఇలా అసలు కన్పించకుండా పోతాయి. అసలున్నాయా, లేవా అనిపిస్తాయి. ఈ ఏడాది మార్చి 23న తొలిసారి రింగ్‌ప్లేన్ క్రాసింగ్ జరిగింది. కానీ అది ఉదయం పూట కావడంతో భూమి నుంచి దాదాపుగా కన్పించకుండాపోయింది. తాజాగా ఆదివారం మాత్రం ఈ పరిణామం సాయం సమయంలో జరగడంతో అందరికీ కనువిందు చేసిందన్నమాట. మరో ఐదేళ్లకల్లా, అంటే 2030 నాటికి శని వలయాలు భూమి నుంచి ఎప్పట్లా మళ్లీ పూర్తిస్థాయిలో కనువిందు చేయనున్నాయి.

# ఆత్మనిగ్రహం... ఆత్మస్థైర్యం



మనస్సు చంచలమైనది. అది నిరంతరం ఏదో ఒక దానిగురించి ఆలోచిస్తూ ఉంటుంది. అలాంటి మనస్సును స్వేఛగా వదిలేస్తే ఇంద్రియాలకు అధీనమైపోతుంది. కామక్రోధాదులను బలపరుస్తుంది. అహంకార మమకారాలను వ ృద్ధి చేస్తుంది. ఈ క్రమంలో ఇంద్రియాలకు లాలసుడైన మనిషి విచక్షణను కోల్పోయి క్షణిక సుఖాలకు దగ్గర అవుతాడు. దీంతో అభివ ృద్ధి నిలిచిపోయి అథఃపాతాళంలోకి పడిపోయే ప్రమాదం ఉంటుంది. అందుకే మనస్సును ఎప్పటికప్పుడు నిగ్రహించుకుంటూ ఇంద్రియ వశం కాకుండా మంచి పనులు మాత్రమే చేయాలనే నిబద్ధతతో మనస్సును అధీనంలో ఉంచుకోవడమే ఆత్మ నిగ్రహం. చంచలమైన మనస్సును నిశ్చలంగా చేయడం సాధారణమైన విషయం కాదు. సామాన్యులకే కాదు, అత్యంత శూరుడైన అర్జునికి కూడా మనస్సును నిగ్రహించుకోవడం సాధ్యం కాలేదు. మనసును నిగ్రహించడం వాయువును బంధించడం కన్నా కష్టమైందని అర్జునుడే స్వయంగా అన్నాడు. భారత యుద్ధం ప్రారంభం కావడానికి ముందు తనకు సారథ్యం వహిస్తున్న శ్రీ క ృష?నితో అర్జునుడు ఈ మాటలు పలికాడు. యుద్ధంలో ప్రతిపక్షం మీద ద ృష్టి సారించి తన తాత భీష్ముడు, గురువు ద్రోణాచార్యుడు, సహాధ్యాయ గురుపుత్రుడు అశ్వత్థామ, అన్నదమ్ములైన కౌరవ సోదరులను చూసి విషాదంలో పడి పోయాడు. వారంతా తన స్వజనం కావడంతో యుద్ధం చేయడానికి అతనికి మనస్కరించలేదు. దాంతో అతని చేతిలో నుంచి ధనస్సును జార విడుస్తూ "క ృషా? నాకు విజయం వద్దు... రాజ్య సుఖాలు వద్దు... ఆచార్యుణి?, పితామహుణి?, బంధువులను నేను సంహరించలేను" అంటూ మౌనం వహించి విముఖుడై కూర్చుండిపోయాడు. అతని మనస్సు నిగ్రహాన్ని కోల్పోయింది. అందువల్లనే అర్జునికి ఇలాంటి స్థితి ఏర్పడింది. ఇది గమనించిన శ్రీ క ృష?డు అర్జునుణి? యుద్ధానికి సన్నద్ధం చేయడానికి ఎంతో శ్రమ పడాల్సి వచ్చింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18 అధ్యాయాలుగా ఉండే భగవద్గీతను బోధించాడు. భౌతికమైనవి, తాత్వికమైనవి అనేకానేక విషయాలు తాను గురువుగా మారి అర్జునునికి బోధించాడు.

దాంతో అర్జునుడు శత్రువులను సంహరించడానికి అంగీకరించాడు. మనోనిగ్రహం పొందడం చేతనే అర్జునుడు తిరిగి మామూలు స్థితికి వచ్చాడు. తన ధర్మాన్ని తాను నిర్వర్తించాడు. దీనినే మనం నిత్య జీవిత పోరాటంలో పాఠంగా మలచుకోవాలి. ఆ పాఠం మనల్ని సత్యసంధులుగా, న్యాయవేత్తలుగా, నీతిపరులుగా తీర్చిదిద్దుతుంది. మనో నిగ్రహం అలవడితే సద్గుణ సంపన్నులు అవుతారు. భక్తి, జ్ఞాన, వైరాగ్య భావనలు కలిగి, సమద ృష్టి అలవడుతుంది. అయితే ఆత్మ నిగ్రహానికి, ఆత్మస్థైర్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఆత్మ స్థైర్యం ఉన్న మనిషికి ఆత్మ నిగ్రహం ఏర్పడుతుంది. ఆత్మ పట్ల నమ్మకం, విశ్వాసం ప్రోది చేసుకున్న వ్యక్తి ఆత్మ స్థైర్యాన్ని సంపూర?ంగా కైవసం చేసుకోవచ్చు. స్వార్థరహితమైన మనసు, ప్రవత్తి, వ్యాపకం వంటివి మనిషి ధీరోదాత్తతకు ఉపకరణాలు. ఏ ప్రలోభాలకూ లొంగని స్వభావం వల్ల మనిషి ఆత్మస్థైర్యాన్ని సంతరించుకుంటాడు. దైవం పట్ల ప్రత్యేక శ్రద్ధ లేకపోయినప్పటికీ తన పట్ల గురి, నమ్మకం ఉన్న వ్యక్తి ఆత్మస్థైర్య సంభూతుడే అవుతాడు. ఆత్మ స్థైర్యం మనిషి శక్తి సామర్థ్యాలను ద్విగుణీక ృతం చేస్తుంది. పిరికితనాన్ని పారదోలుతుంది. విద్యార్జనకు, ఆరోగ్య సాధనకు తోడ్పడుతుంది. భిన్నత్వం గల సమాజంలో ఏకతాభావన సాధించేందుకు బలం ఇస్తుంది. ఆధ్యాత్మిక అంశంలో సైతం ముందుకు సాగేందుకు తోడ్పడుతుంది. అందువల్ల జీవితంలో ఉన్నత సోపానాలను అధిరోహించాలనుకునే ప్రతివ్యక్తి ఆత్మస్థైర్యం పెంపొందించుకుంటే ఆత్మనిగ్రహం దానికదే సొంతమవుతుంది. మనోనిగ్రహం ఆధ్యాత్మిక సాధనకు అత్యవసరం. లౌకిక విషయాల సాధనకు కూడా మనో నిగ్రహం అవసరం. అలాంటపుడే మనిషి సజ్జనుడుగా నలుగురిలో కీర్తింపబడతాడు. చంచల చిత్తమైన మనస్సును, విషయలోలత్వం నుంచి మరల్చి ఆత్మయందే స్థాపితం చేసి ఆత్మకు సర్వదా అధీనమై ఉండేటట్లు చేయాలని భగవద్గీత కూడా స్పష్టం చేసింది.

# ఫోన్.. సమస్యల జోన్

### స్మార్ట్‌ఫోన్స్‌తో 12 ఏళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం
### పొంచి ఉన్న మానసిక అనారోగ్యం, ఊబకాయం
### చుట్టుముడుతున్న నిరాశ, నిద్రలేమి సమస్యలు
### స్క్రీన్ వినియోగం తగ్గించాలంటున్న నిపుణులు

తిండి, బట్ట, నీడ.. వాటి సరసన స్మార్ట్‌ఫోన్ కూడా వచ్చి చేరింది. ఎంతలా అంటే ఈ ఉపకరణం లేకుంటే జీవితమే లేదన్నంతగా. టీనేజ్‌కు రాకముందే పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్లు ఉంటున్నాయంటే అతిశయోక్తి కాదు. 12 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం హానికరమని ఒక కొత్త అధ్యయనం తెలిపింది. చంటి పిల్లలు ఏడవకుండా ఉండేందుకు తల్లిదండ్రులు వారి స్మార్ట్‌ఫోన్లలో వీడియోలను చూపిస్తున్నారు. పిల్లలకు నడక మొదలైన నాటి నుంచే వారికి మొబైల్ ఫోన్లు అలవాటు చేస్తున్నారు. 'ఫోన్ ఇస్తే చాలు.. స్క్రీన్ స్క్రోల్ చేస్తూ ఓ మూలన కూర్చుంటారు. వాళ్లతో ఎటువంటి ఇబ్బంది ఉండదు'అనే ఆలోచనతో బలంగా అమలు చేస్తున్నారు. చదువు, విజ్ఞానం కోసం పిల్లలు స్మార్ట్ ఫోన్స్‌తో వెచ్చించే సమయం పిసరంత అయితే.. వీడియో గేమ్స్, రీల్స్, చాటింగ్‌కు సమయం కొండంత ఉంటోంది. అయితే పిల్లలకు స్మార్ట్‌ఫోన్స్ ఇవ్వడం స్వయంగా అనారోగ్యాన్ని తెచ్చిపెట్టినట్టేనని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. పీడియాట్రిక్స్ జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం 12 ఏళ్లలోపు పిల్లలు స్మార్ట్‌ఫోన్ కలిగి ఉండటం వల్ల మానసిక అనారోగ్య సమస్యలు, ఊబకాయం వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉందని తేలింది. అంతేకాదు.. ఇతరులతో పోలిస్తే స్మార్ట్‌ఫోన్స్ ఉన్న పిల్లల్లో నిరాశ, నిద్రలేమి వంటి ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయని వెల్లడైంది.

## ఎవరు విశ్లేషించారంటే..

యూఎస్‌లో 2018 నుంచి 2020 మధ్య కాలంలో అడాల్‌సెంట్ బ్రెయిన్ కాగ్నిటివ్ డెవలప్‌మెంట్ (ఏబీసీడీ) అధ్యయనంలో 10,588 మంది కౌమారదశ పిల్లలు పాలుపంచుకున్నారు. నేషనల్



ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ నిధులు సమకూర్చిన ఈ అధ్యయనం యూఎస్‌లో 'మెదడు అభివ ృద్ధి, పిల్లల ఆరోగ్యం'పై అతిపెద్ద దీర్ఘకాలిక అధ్యయనంగా నిలిచింది. చిల్డ్రన్స్ హాస్పిటల్ ఆఫ్ ఫిలడెల్ఫియా, బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం, కొలంబియా విశ్వవిద్యాలయ పరిశోధకులు ఈ అధ్యయన సమాచారాన్ని విశ్లేషించారు. వారి కంటే మెరుగ్గా..: ఏబీసీడీ అధ్యయనంలో పాల్గొన్న వారిలో 63.6% మందికి స్మార్ట్‌ఫోన్స్ ఉన్నాయి. సగటున 11 ఏళ్లకే వారు ఈ ఉపకరణాన్ని దక్కించుకున్నారు. ఆ డేటా ఆధారంగా చిన్న పిల్లల వద్ద స్మార్ట్‌ఫోన్ ఉండటం వల్ల నిద్రలేమి, ఊబకాయం వంటి ప్రమాదాలు పెద్దవారి కంటే ఎక్కువగా ఉన్నాయని పరిశోధకులు నిర్ధారించారు. స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారిలో తక్కువ వయసున్న పిల్లల్లో ఆరోగ్య ఫలితాలు మరింత దిగజారుతున్నాయని వెల్లడైంది. 12 సంవత్సరాల వయసులోపు స్మార్ట్‌ఫోన్ పొందిన పిల్లలను, స్మార్ట్‌ఫోన్ లేని పిల్లలను కూడా ఈ అధ్యయనం పోల్చింది. ఒక సంవత్సరం తరువాత స్మార్ట్‌ఫోన్‌లు లేనివారు వాటిని కలిగి ఉన్న వారి కంటే మెరుగైన మానసిక ఆరోగ్యాన్ని అనుభవిస్తున్నారని పరిశోధకులు కనుగొన్నారు. పిల్లల దగ్గర ట్యాబ్లెట్ పీసీలు లేదా ఐప్యాడ్స్ వంటి ఇతర పరికరాలు ఉండవచ్చని.. వాటి వినియోగం వల్ల కూడా ఫలితాలు ఇలాగే ఉంటాయని తెలిపారు. ఓ కన్నేసి ఉంచండి..: అయితే స్మార్ట్‌ఫోన్లు కౌమారదశలో ఉన్న అందరి ఆరోగ్యానికి హానికరమని తాము చెప్పడం లేదని పరిశోధకులు స్పష్టం చేశారు. సానుకూల, ప్రతికూల పరిణామాలను సమతౌల్యం చేస్తూ అధిక స్క్రీన్ వినియోగం వల్ల తలెత్తే అనారోగ్య సమస్యలను జాగ్రత్తగా పరిశీలించాలని వారు సూచిస్తున్నారు. పిల్లలకు ఫోన్ ఇచ్చే ముందు ఎంత సమయం వాడాలనే అంశాన్ని స్పష్టంగా వివరించాలన్నారు. బెడ్‌రూమ్‌లో, భోజనం, హోంవర్క్ సమయంలో ఎలా వాడాలో తెలియజేయాలని... ప్రైవసీ, కంటెంట్ సెట్టింగ్స్‌ను మార్చాలని సూచిస్తున్నారు. పిల్లలు వారి ఫోన్లలో ఏమి చేస్తున్నారో పర్యవేక్షించాలని... అనుచితమైన కంటెంట్‌కు వారు గురికాకుండా, స్మార్ట్‌ఫోన్లు నిద్రకు అంతరాయం కలిగించకుండా చూసుకోవాలని చెబుతున్నారు.

ప్రపంచవ్యాప్తంగా 12 ఏళ్లలోపు పిల్లల్లో 71%, 10 ఏళ్లలోపు చిన్నారుల్లో 42% మంది వద్ద సొంత స్మార్ట్‌ఫోన్ ఉంది.

ప్యూ రీసెర్చ్ ప్రకారం 2024లో 13-17 ఏళ్ల టీన్స్‌లో 95% మంది స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నారు.

12 ఏళ్లలోపు వారిలో 42% మంది ప్రతిరోజూ సగటున 2-%4 గంటలు డిజిటల్ తెరల ముందు గడుపుతున్నారు.

**భారత్‌లో వయసుల వారీగా స్మార్ట్‌ఫోన్ కలిగి ఉన్నవారి శాతం..**

| వయసు | సొంత స్మార్ట్‌ఫోన్ |
|---|---|
| 8-9 | 30 |
| 12 | 70 |
| 10-14 | 83 |

**మొబైల్ స్క్రీన్ ముందు రోజూ వెచ్చిస్తున్న సమయం...**

| వయసు | గంటలు |
|---|---|
| 2-4 | 2-2.5 |
| 5-8 | 3, ఆపైన |
| 8-12 | సగటున 5 |

# వెనక్కి తగ్గిన 'సాథీ'!




ఉద్దేశాలు మంచివైనప్పుడు దాపరికాలు అవసరం లేదు. జనానికి మేలు చేయటమే ధ్యేయమైనప్పుడు చాటుమాటు చర్యలు సరికాదు. రెండేళ్ల క్రితం తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్ మూణె?ల్లలో ఫోన్లలో ఉండితీరాలంటూ కేంద్రం మొబైల్ ఉత్పత్తిదారులకు మొన్న శుక్రవారం చడీచప్పుడూ లేకుండా ఇచ్చిన ఆదేశాలు తీవ్ర వివాదాస్పదం కావటం ఇందువల్లే. మీడియాలో, సామాజిక మాధ్యమాల్లో వెల్లువెత్తిన విమర్శలకు జడిసి ఆ ఆదేశాలను వెనక్కి తీసుకోవాల్సి వచ్చింది. ఇక్కడ ఉత్పత్తవుతున్న, దిగుమతవుతున్న ఫోన్లకు వర్తించటంతోపాటు ఇప్పటికే వినియోగదారుల దగ్గరున్న ఫోన్లకు సాఫ్ట్‌వేర్ ద్వారా ఈ యాప్‌ను చేరేయాలని టెలికమ్యూనికేషన్ల విభాగం మూడు రోజుల క్రితం మొబైల్ ఉత్పత్తిదారుల్ని ఆదేశించింది. తాజాగా అది తప్పనిసరి కాదంటూ ప్రకటించింది. పౌరుల శ్రేయస్సును ఆశించి, వారు మోసగాళ్ల బారిన పడకుండా చూసేందుకు ఇది రూపొందించామనీ, ఇందులో గూఢచర్యం లేదా ఫోన్ సంభాషణల పర్యవేక్షణ ఉద్దేశం లేనేలేవనీ కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి జ్యోతిరాదిత్య సింధియా సంజాయిషీ ఇచ్చారు. దాదాపు కోటిన్నరమంది దీన్ని డౌన్‌లోడ్ చేసుకుని లబ్ధి పొందుతున్నారనీ, 41 లక్షల మోసపూరిత మొబైల్ నంబర్లను గుర్తించి నిరోధించామనీ, అపహరించిన దాదాపు 26 లక్షల మొబైల్ సెట్ల జాడ కనిపెట్టి 7 లక్షల సెట్లను వాటి యజమానులకు అందించా మనీ సింధియా చెబుతున్నారు. ఈ గణాంకాలతో విభేదించాల్సిన అవసరం లేదు. కానీ యాప్ ద్వారా ప్రయోజనాలు వెల్లువెత్తుతుంటే ఆ మాటే చెప్పి, మరింతమందిని ప్రోత్స హించవచ్చు. తదుపరి చర్యలు అవసరమనుకుంటే వెల్లడించవచ్చు. ఇదేం లేకుండా రహస్య చర్య ఆంతర్యమేమిటి? దాదాపు నలభయ్యేళ్ల క్రితం అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ 'పోస్టల్ బిల్లు' తీసుకొచ్చి నప్పుడు జరిగిందేమిటో పాలకులు గ్రహించివుంటే వ్యక్తిగత గోప్యతను పౌరులు ఎంత ప్రాణప్రదంగా పరిగణిస్తారో అర్థమై ఉండేది. కనీవినీ ఎరుగని స్థాయిలో 400 స్థానాలకు పైగా కైవసం చేసుకుని, తిరుగులేదనుకున్నవేళ పౌరులకు తెలియకుండా వారి ఉత్తరా లను చదివేందుకుద్దేశించిన బిల్లు తీసుకొచ్చి ఆయన అభాసుపాలయ్యారు. జస్టిస్ పుట్టస్వామి కేసులో 2017లో సుప్రీంకోర్టు వ్యక్తిగత గోప్యతను ప్రాథమిక హక్కుల్లో చేర్చింది. జాతీయ భద్రత లేదా సముచిత ప్రజాప్రయోజనం ఉన్నదని ప్రభుత్వం భావిస్తే గోప్యత నియంత్రణకు తగిన చట్టం తీసుకురావొచ్చని స్పష్టం చేసింది. అప్పుడు ప్రజల్లో, పార్లమెంటులో విస్త ృత చర్చ జరుగుతుంది. ఇవేమీ లేకుండా ఒక నోటీసు ద్వారా పనికానిచ్చేద్దామనుకోవటం ప్రజాస్వామ్యంలో చెల్లుబాటవుతుందా? అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చినా మన దగ్గర డిజిటల్ వినియోగం బాగా పెరిగింది. క్రయవిక్రయాలు, చెల్లింపులు, వసూళ్లు, ఆన్‌లైన్ నమోదులు ముమ్మర మయ్యాయి. వాటితోపాటే సైబర్ నేరాలు ఎక్కువయ్యాయి. డిజిటల్ అరెస్టు పేరుతో మోసగాళ్లు కోట్లు కాజేస్తున్నారు. ఆ నేరగాళ్లను పట్టుకోవటానికీ, పోగొట్టుకున్న ఫోన్లు పొందేందుకూ 'సంచార్ సాథీ' తోడ్పడటం నిజమే కావొచ్చు. కానీ గుప్పెడుమంది నేరగాళ్లను పట్టుకోవడానికి కోట్లాదిమందిని నిఘా నీడలోకి తెస్తామనటం ఏం తర్కం? ఉత్పత్తిదారులకు తప్పనిసరంటూ ఆదేశాలిచ్చి, ఇష్టపడకపోతే వినియోగదారులు తొలగించుకోవచ్చని చెప్పడంలో మర్మమేమిటి? వ్యక్తిగత గోప్యత విషయంలో పౌరులకు ఎంత పట్టింపు ఉంటుందో నిత్యజీవితంలో చూస్తుంటాం. తల్లిదండ్రులు తమ ఫోన్లు గమనిస్తున్నారంటే పిల్లలకు కోపం. ప్రాణ స్నేహితుడైనా చాటుగా ఫోన్ చూస్తే సహించరు. భార్యాభర్తలే ఒకరి ఫోన్లు మరొకరు చూశారని తెలిస్తే దుమ్మెత్తిపోసుకుంటారు. అలాంటిది ప్రభుత్వ నిఘాకు అవకాశమిచ్చే యాప్‌ను జనం అంగీకరించగలరా? కాల్స్ వినేందుకూ, ఎస్సెమ్మెస్‌లు, ఫోన్ నంబర్లు, ఫొటోలు వగైరాలన్నిటినీ చూసేందుకూ... ఆఖరికి మనకు తెలియకుండా కెమెరా వినియోగానికి కూడా ఈ యాప్ అవకాశమిస్తుందన్నది నిపుణుల మాట. బహుశా '1984' రచయిత జార్జి ఆర్వెల్ కూడా ఇంత చేటు నిఘా ఊహించలేదు. ఏదేమైనా ప్రభుత్వం వెనక్కి తగ్గింది. అది వివేకవంతమైన చర్య.

# హంగామా..ఆర్భాటం లేని తెలుగు హీరోయిన్!



అన్నట్లే ఉంటారు. చిన్నప్పటి నుంచి కష్టాలనేవి లేకుండా పెరుగుతారు.

**శ్రీలీల వాళ్లకి భిన్నంగా:**

కార్పోరేట్ స్కూల్స్.. కాలేజీల్లో చదువులు ముగిస్తారు.

హీరోయిన్లు అయ్యారంటే? వాళ్ల బ్యాక్ గ్రౌండ్ స్ట్రాంగ్ గానే ఉంటుంది. ఆ మాత్రం సపోర్ట్ లేకుండా ఇండస్ట్రీకి రారుబిజినెస్ మెన్ కుమార్తెలు..ఆర్మీ ఆఫీసర్ల కూతుళ్లు..రాజకీయ నాయకుల కూతుళ్లు కనిపిస్తుంటారు. దాదాపు అంతా హైఫై ఫ్యామిలీ నుంచి వచ్చిన వారే ఉంటారు. వారి కెరీర్ ఎలా ఉండాలి? అన్నది స్కూల్ డేస్ లోనే డిసైడ్ అయిపోతుంది. అందుకు తగ్గట్టు ప్రణాళిక సిద్ధం చేసుకుని తాము అనుకున్న రంగంవైపు వెళ్తుంటారు.అలాంటి కుటుంబాల నుంచి వచ్చిన వారంతా దాదాపు గోల్డ్ స్పూన్

అటుపై మోడలింగ్, యాడ్స్ అంటూ మెల్లగా సినిమాల్లోకి వస్తారు. నటిగా సక్సెస్ అవుతారా? లేదా? అన్నది తర్వాత సంగతి. హీరోయిన్ గా మ్యాకప్ వేసుకోవడం మాత్రం తప్పనిసరి. దాదాపు నార్త్ సహా సౌత్ లో తమిళ నాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చే వారు ఎక్కువగా కనిపిస్తుంటారు. ఆ ప్రాంతాల నుంచి హీరోయిన్లగా దిగుమతి అయ్యేవారు..ప్రత్యేకించి నార్త్ నుంచి వచ్చే వారు కాస్త ఆర్భాటంగానే కనిపిస్తారు. కానీ తెలుగు హీరోయిన్ శ్రీలీల మాత్రం అలాంటి వారికి భిన్నం అంటుంది.

**నలుగురిలో కలిసే నటి:**

చిన్నప్పటి నుంచి తాను ఎలాంటి కష్టాలు.. సమస్యలు..ఇబ్బందులు లేకుండా పెరిగినా? గోల్డ్ స్పూన్ లా ఉండటం మాత్రం తనకు ఎంత మాత్రం నచ్చదంది. చాలా సింపుల్ గా లైఫ్ లీడ్ చేయడం ఇష్టమంది. హంగామా, ఆర్భాటం చేయడం...ఇంగ్లీష్ లో పుట్టి పెరిగిన అమ్మాయిలా రకరకాల స్లాంగ్స్ లో మాట్లాడటం ఇలాంటివి చేయడం తనకు నచ్చవంది. ఇంట్లో సాధారణ తెలుగు అమ్మాయిలా ఉంటానంది. తల్లిదండ్రులతో నడుచుకునే విధానం గానీ...ఇతర కుటుంబ సభ్యులతో మెలిగే విధానం అంతా చాలా సింపుల్ గా ఉంటుందని తెలిపింది.

**శ్రీలీల డౌన్ టూ ఎర్త్:**

చుట్టు పక్కల వారితోనూ..తెలిసిన వారిన ఆప్యాయంగా పలకరిచండం వంటివి చిన్న నాటి నుంచి తనకున్న అలవాటు గా పేర్కొంది. తానేదో సినిమా నటిని అని మూతి బిగించుకుని మూల కూర్చోవడం...బిల్డప్ లు కొట్టడం తనకు అస్సలు అలవాటు లేవంది. తానెంత సరదాగా ఉంటాను అన్నది సోషల్ మీడియాలో తన పోస్ట్ చేసిన వీడియోలు చూస్తే అర్ధమవుతుందని తెలిపింది. శ్రీలీల చెప్పిందంతా అక్షర సత్యం. ఈ తెలుగు నటి ఎంతో డౌటన్ ఎర్త్ ఉంటుంది.



# చీరకట్టులో గిలిగింతలు పెడుతున్న సిమ్రాన్ చౌదరి!




కాస్త సమయం దొరికితే చాలు సోషల్ మీడియాలో అలా వాలిపోతూ తమ అందమైన ఫోటోలతో అభిమానులకు మంచి అందాల విందు వడ్డిస్తున్నారు గ్లామర్ బ్యూటీస్. ఒక్కొక్కసారి చీరకట్టులో చాలా సాంప్రదాయంగా కనిపించే వీరు.. మరొకసారి చిట్టిపొట్టి దుస్తులు వేస్తూ గ్లామర్ తో ఆకట్టుకుంటున్నారు. అంతేకాదు కొంతమంది సినిమాలలో అవకాశాల కోసం ఇలా పాపులారిటీ దక్కించుకోవడానికి నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. సోషల్ మీడియాలో ఎవరికైతే ఎక్కువ ఫాలోవర్స్ ఉంటారో వారికే దర్శక నిర్మాతలు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు అని ఇటీవల టాలీవుడ్ స్టార్ హీరో, యాంగ్రీ మ్యాన్ రాజశేఖర్ కూతురు శివాత్మిక కూడా సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. అందుకే ఇప్పుడు చాలామంది సెలబ్రిటీలు ఇలా సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉంటూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారా అనే అభిప్రాయాలు కూడా నెటిజన్స్ నుంచి వ్యక్తం అవుతున్నాయి. అలా ఎప్పుడూ తన అందాలతో ప్రేక్షకులను ఆకట్టుకునే సిమ్రాన్ చౌదరి కూడా మరొకసారి ఆడియన్స్ ను అలరించడానికి వచ్చేసింది. తాజాగా చీరకట్టులో కనిపించి అబ్బురపరిచింది. వైట్ కలర్ బ్లౌజ్.. ఆపోజిట్ బ్లూ కలర్ సారీ ధరించిన ఈమె వర్షాకాలపు అందాలను ఆస్వాదిస్తూ ఫోటోలను షేర్ చేసింది. ప్రకృతి మధ్య లేడిలా

ఫోటోలకు ఫోజులిచ్చింది. నడుము వయ్యారాలను హైలెట్ చేస్తూ షేర్ చేసిన ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.తెలంగాణ, హైదరాబాదులో పుట్టి పెరిగిన సిమ్రాన్ చౌదరి డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్లో పాఠశాల విద్యను పూర్తి చేసింది. హైదరాబాదులోనే సెయింట్ ఫ్రాన్సిస్ కాలేజ్ ఫర్ ఉమెన్ నుండి డిగ్రీ పట్టా అందుకున్న ఈమె.. మోడల్గా తన కెరీర్ ను ప్రారంభించింది. అయితే 2014లోనే తెలుగు చిత్రం 'హమ్ తుమ్' అనే సినిమాతో ఇండస్ట్రీకి పరిచయమైన ఈమె.. ఆ తర్వాత తొలిసారి 2017లో ఫెమినా మిస్ ఇండియా తెలంగాణ టైటిల్ ను సొంతం చేసుకుంది. అలాగే మిస్ టాలెంటెడ్ టాలీవుడ్, మిస్ హైదరాబాద్ టైటిల్స్ ని కూడా సొంతం చేసుకుంది. 2018లో వచ్చిన 'ఈ నగరానికి ఏమైంది' అనే సినిమాతో వెలుగులోకి వచ్చిన ఈమె.. 2020లో బాంబాత్ అనే సినిమాలో మాయా పాత్ర పోషించింది. అలా తనిఖీ, పాగల్, ఆ ఒక్కటి అడక్కు అంటూ పలు చిత్రాలు చేసింది సిమ్రాన్ చౌదరి. చివరిగా అరుణ్ భీమవరపు దర్శకత్వం వహించిన 'లవ్ మీ' అనే సినిమాలో హీరోయిన్గా నటించింది ఈ సినిమా గత ఏడాది 25వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది.


# రెడ్ డ్రెస్ లో యువత మనసు దోచుకుంటున్న కాత్యాయిని!



' లిటిల్ హార్ట్స్: నో టచింగ్.. ఓన్లీ హార్ట్ టచింగ్' అనే ట్యాగ్ లైన్ తో 2025 సెప్టెంబర్ 5న థియేటర్లలో చిన్న సినిమాగా విడుదల అయింది. రొమాంటిక్ కామెడీ సినిమాగా వచ్చిన ఈ చిత్రానికి ఈటీవీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై ఆదిత్య హాసన్ నిర్మించారు. సాయి మార్తాండ్ దర్శకత్వంలో మౌళి తనూజ్, శివాని నాగారం, రాజీవ్ కనకాల, అనిత చౌదరి, ఎస్ ఎస్ కాంచీ తదితరులు కీలకపాత్రలు పోషించారు. చిన్న సినిమాగా వచ్చి ఊహించని విజయాన్ని సొంతం చేసుకుంది. అక్టోబర్ 1 నుండి ఈటీవీలో స్ట్రీమింగ్ అవుతున్న విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా ఈ సినిమాలో కాత్యాయిని పాత్ర పోషించి, తన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది శివాని నాగారం. అదృష్టం తలుపు తడితే ఓవర్ నైట్ లోనే స్టార్ సెలబ్రిటీ అయిపోవచ్చు అనడానికి ఈమె కూడా ఒక చక్కటి ఉదాహరణ అని



చెప్పవచ్చు. 2024లో అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్ అనే సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన ఈమె మొదటి సినిమాతోనే గుర్తింపు తెచ్చుకుంది. కానీ ఊహించిన పాపులారిటీ రాలేదనే చెప్పాలి. ఇక ఇప్పుడు లిటిల్ హార్ట్స్ సినిమాతో కాత్యాయిని పాత్ర పోషించి భారీ క్రేజ్ దక్కించుకుంది అని చెప్పవచ్చు. ఇందులో తన అద్భుతమైన నటనతో అందరి హృదయాలను దోచుకుంది. అంతేకాదు కుర్రకారు క్రష్ గా కూడా మారిపోయింది ఈ ముద్దుగుమ్మ. ప్రస్తుతం హే భగవాన్ అనే సినిమాలో అవకాశం అందుకుంది. ఈ సినిమా షూటింగ్ జరుగుతున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా మరొకవైపు సోషల్ మీడియాలో తన క్రేజ్ పెంపొందించుకోవడానికి పలు రకాల ఫోటోలు షేర్ చేస్తోంది. అందులో భాగంగానే రెడ్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె అందులో ఘాటు మిర్చిలా అందాలతో ఆకట్టుకుంది. తాజాగా ఈ రెడ్ కలర్ ఫ్రాక్ శివాని నాగారం మేని ఛాయను మరింత పెంచేసింది అని చెప్పవచ్చు. ఈమెను ఇలా చూసేసరికి అభిమానులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. తమ అభిమాన బ్యూటీ రోజుకు మరింత అందంగా మారిపోతుంది అంటూ కామెంట్ చేస్తున్నారు. శివాని నాగారం లిటిల్ హార్ట్స్ సినిమాలోని పాత్ర తనకు మంచి పేరు అందించింది అని తన ఇన్స్టాగ్రామ్ ప్రొఫైల్ ని కూడా కాత్యాయినిగా పెట్టుకుంటానంటూ



తెలిపింది ..అంతే కాదు ఇకపై స్క్రీన్ నేమ్ కూడా ఇదే అంటూ చెప్పిన ఈమె.. మరి వచ్చే సినిమాకు ఇదే పేరును కొనసాగిస్తుందా లేక శివాని పేరుగా కంటిన్యూ అవుతుందా అన్నది తెలియాల్సి ఉంది. శివాని నాగారం 1998 ఆగస్టు 25వ తేదీన హైదరాబాద్లో జన్మించింది. ఈమె నటి మాత్రమే కాదు గాయని కూడా.. 2024 లో వచ్చిన ఆరంభం అనే సినిమాలో పాట పాడి మంచి పేరు దక్కించుకుంది . ఏది ఏమైనా చేసింది తక్కువ సినిమాలే అయినా ఈ తెలుగమ్మాయికి అవకాశాలు వరుసగా రావాలి అని అభిమానులు కోరుకుంటున్నారు.

# షార్ట్ ఫ్రాక్ లో కృతి అందాలు..

ఆధునిక ప్రపంచంలో సోషల్ మీడియా వాడకం ఎక్కువగా పెరిగిపోయింది.. అందుకే ఎవరికైనా పాపులారిటీ లభించాలి అంటే ఈ సోషల్ మీడియాను ఎక్కువగా సాధనంగా ఉపయోగించుకుంటున్నారు. అటు హీరోయిన్స్ గురించి అయితే ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గ్లామర్ వలకబోస్తూ రోజుకొక ఫోటో షేర్ చేస్తూ అభిమానులలో.. ఫాలోవర్స్ లో ఎక్కడలేని పాపులారిటీ దక్కించుకుంటున్నారు. ముఖ్యంగా ఇంట్లో జరిగే విషయం మొదలుకొని తమ వ్యక్తిగత జీవితంలో జరిగే విషయాల వరకు అలాగే సినిమా షూటింగ్లకు సంబంధించిన ఇలా ప్రతి విషయాన్ని కూడా అభిమానులతో పంచుకుంటున్నారు.ఒకప్పుడు హీరోయిన్స్ ని కలవాలి అంటే ఎంతో కష్టం అయ్యేది. కానీ ఇప్పుడు సోషల్ మీడియా వచ్చిన తర్వాత వారితో నేరుగా మెసేజ్లు చేస్తున్నారు. మాట్లాడుతున్నారు కూడా.. అలా సోషల్ మీడియా అందరికీ అందుబాటులోకి వచ్చేసింది.. ఇప్పుడు సోషల్ మీడియాలో ఫాలోవర్స్ ని పెంచుకొని సినిమాలలో అవకాశాలు కూడా అందుకుంటున్నారు. ఇదిలా ఉండగా ప్రముఖ హీరోయిన్స్





ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో బిజీబిజీగా గడిపేసి ఇప్పుడు అవకాశాల కోసం మళ్లీ సోషల్ మీడియాను వాడుకుంటున్నారు. అలాంటి వారిలో కృతి శెట్టి కూడా ఒకరు అని చెప్పవచ్చు. సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సనా దర్శకత్వంలో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా వచ్చిన ఉప్పెన సినిమాతో హీరోయిన్ గా తెలుగు తెరకు పరిచయమైంది కృతి శెట్టి. మొదటి సినిమాతోనే 100 కోట్లకు క్లబ్లో చేరిపోయిన ఈ ముద్దగుమ్మ.. ఈ సినిమా తర్వాత శ్యామ్ సింగరాయ్, బంగార్రాజు అంటూ వరుసగా హ్యాట్రిక్ విజయాలను తన ఖాతాలో వేసుకుంది. ఈ సినిమా తరువాత వరుసగా ఆఫర్లు తలుపు తట్టాయి. కానీ ఏ చిత్రం కూడా ఈమెకు విజయాన్ని అందించలేదు. అలా ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్ , మాచర్ల నియోజకవర్గం, కస్టడీ , మనమే అంటూ పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా ఆకట్టుకోలేదు. ఇదిలా ఉండగా ఈ మధ్యకాలంలో నిత్యం సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న ఈ ముద్దుగుమ్మ ఎక్కువగా గ్లామర్ షో చేస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా మినీ ఫ్రాక్ ధరించిన ఈమె అందులో తన అందాలను చూపిస్తూ అబ్బురపరిచింది. థిక్ గ్రీన్ కలర్ ప్రింటెడ్ మినీ ఫ్రాక్ ధరించిన ఈమె తన అందాలతో మేని ఛాయ తో అందరిని ఫిదా చేసేసింది. మొత్తానికి అయితే

కృతి శెట్టి తన అందాలతో మరొకసారి అభిమానులను ఆకట్టుకునే ప్రయత్నం చేసిందని చెప్పవచ్చు. ఇక అమ్మడి అందానికి అభిమానులే కాదు నెటిజన్స్ కూడా ఫిదా అవుతూ పలు రకాల కామెంట్లు చేస్తున్నారు. కృతి శెట్టి ప్రస్తుతం ప్రదీప్ రంగనాథనాన్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా ఈ ఏడాది విడుదల కాబోతున్న విషయం తెలిసిందే. అలాగే వా వాతియార్, పెద్ది, జెనీ, ఖలీఫా వంటి చిత్రాలలో కూడా నటిస్తోంది ఇందులో పెద్ది, ఖలీఫా వచ్చే ఏడాది విడుదల కాబోతున్నాయి. ప్రస్తుతం ఈమె ఆశలన్నీ లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ పైనే ఉన్నాయి. మరి ఈ సినిమా అయినా ఈమెకు సక్సెస్ అందిస్తుందేమో చూడాలి. ఈ చిత్రానికి విఘ్నేష్ శివన్ దర్శకత్వం వహించారు.




# కిల్లింగ్ లుక్స్ తో పాయల్ హొయలు!



పాయల్ రాజ్ పుత్.. ఈ పేరు గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. పంజాబీ ముద్దుగుమ్మ అయిన ఈమె డిసెంబర్ 5 1992న ఢిల్లీలో జన్మించింది.ఎక్కువగా తెలుగు పంజాబీ చిత్రాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న పాయల్ రాజ్ పుత్ తొలిసారి టీవీ రంగంలోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. అలా 2010లో సప్నోన్ సే భరే నైనా అనే సీరియల్ ద్వారా తన నటన జీవితాన్ని ప్రారంభించిన ఈమె.. ఆ తర్వాత ఆఖిర్ బహు భీ తో భేటీ

హై, మహా కుంభ్: ఏక్ రహస్య, ఏక్ కహానీ వంటి షోలలో కూడా కనిపించి సందడి చేసింది. తొలిసారి 2017లో చన్నా మెరేయా పంజాబీ చిత్రం ద్వారా ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది. మొదటి సినిమాతోనే తన నటనతో అందరినీ ఆకట్టుకున్న ఈమె.. ఉత్తమ తొలి నటిగా ఫిలింఫేర్ పంజాబీ అవార్డును దక్కించుకుంది. ఆ తర్వాత 2018లో వీరే కి వెడ్డింగ్ తో హిందీ రంగ ప్రవేశం చేసింది. తర్వాత 2018లో ఆర్ఎక్స్ 100 అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులకు పరిచయమైంది. ప్రముఖ డైరెక్టర్ అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో ఉత్తమ నటన కనబరిచి ఉత్తమ మహిళ డెబ్యూ విభాగంలో సైమా అవార్డును దక్కించుకుంది. ఈ చిత్రాల తర్వాత తెలుగులో ఎన్టీఆర్ కథానాయకుడు ఆర్డిఎక్స్ లవ్ , సీత, వెంకీ మామ, డిస్కో రాజా, అనగనగా ఓ అతిధి, తీస్ మార్ ఖాన్, గిన్నా, మాయా పేటిక వంటి చిత్రాలలో నటించిన ఈమె.. 2023లో వచ్చిన మంగళవారం సినిమాతో మరో సంచలనం సృష్టించింది. ఇందులో తొలిసారి డెవిల్ పాత్ర పోషించి అందరినీ ఆకట్టుకుంది. అటు విలన్ గానే కాకుండా ఇటు హారర్ బ్యాక్ డ్రాప్ లో కూడా సినిమాలు చేసి అందరిని అలరించింది. అలా సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈమె.. ఇటు బుల్లితెరపై పలు సీరియల్స్ లో వెబ్ సిరీస్ లలో నటించి మెప్పించింది. ఇక అంతేకాదు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటూ అభిమానులను కూడా అలరిస్తున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా ఇన్స్టాగ్రామ్ ద్వారా కొన్ని ఫోటోలను పంచుకుంది పాయల్ రాజ్ పుత్.. ఇందులో గోల్డెన్ కలర్ డ్రెస్ ధరించిన ఈమె

కిల్లింగ్ లుక్స్ తో అభిమానులను సైతం మెస్మరైజ్ చేసింది. తాజాగా పాయల్ షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. పాయల్ సినిమాల విషయానికి వస్తే.. వెంకటలక్ష్మి అనే సినిమాలో నటిస్తోంది. ఈ సినిమా మొత్తం ఆరు భాషల్లో విడుదల కాబోతున్నట్లు సమాచారం.. ప్రముఖ దర్శకుడు ముని దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా ఈ ఏడాది ఆరంభంలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుంది. కానీ ఇప్పటివరకు సరైన అప్డేట్ లేదనే చెప్పాలి.



Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.